బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఉన్న ఆధార్ నమోదు సెంటర్ లో నిలువు దోపిడి
➤ మిగతా 6వ పేజీలో..

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది.. 4

సూర్యాపేట | శుక్రవారం | 13-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 200 | పేజీలు: 4 | వెల: రూ.1/-

### నింగికేగిన మరో రాజకీయ ధృవతార

# ఏచూరీ కన్నుమూత

- సిపిఎం దిగ్గజనేత సీతారాం ఏచూరీ కన్నుమూత
- ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఎయిమ్స్‌లో కన్నుమూత
- సంతాపం ప్రకటించిన సిపిఎం పొలిట్ బ్యూరో
- పలువురు ప్రముఖుల సంతాపం...



న్యూఢిల్లీ,సెప్టెంబర్12నిజం చెపుతాం

మాటల్లో మెతకదనం..భావంలో తీవ్రత..మృదు స్వభావం ఆయన సొంతం. మెతకగా ఉన్నట్లు కనిపించినా...దేశం కోసం పాటుపడే ఆయన అతురత చురకత్తిలా ఉండేది. సమస్య ఎక్కడ ఉన్నా పరుగెత్తే ప్రవాహం ఆయన నైజం. చిన్న వయసులోనే రాజకీయాల్లో ఆరితేరారు. వామపక్షభావజాలం అనుణువణువూ నింపుకున్న ఏచూరి..నిరంతరం భారత ఆర్థిక అభివృద్ధి కోసం తపించేవారు. ఆయనే సీతారం ఏచూరి. ఇంతటి మహోన్నతుడు భారత రాజకీయాల్లో తనకంటూ ఓ చరిత్ర లిఖించుకున్నారు. అత్యతం పిన్నవయసులోనే దేశంలో అత్యున్నత స్థానానికి ఎదిగిన తెలుగు బిడ్డ.

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో దిల్లీ ఎయిమ్స్‌లో కొద్ది వారాలుగా చికిత్స పొందిన ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో భారత రాజకీయాల్లో ఓ ధృవతార నింగికేగింది. ఆయన మృతికి ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ, సిపిఎం పోలిట్ బ్యూరో సమా పలువురు నేతలు సంతాపం ప్రకటించారు. ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్ట్‌గా గుర్తింపు పొందిన ఏచూరి.. 1992 నుంచి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఉన్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 32 ఏళ్లుగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగు తున్న ఏచూరి 2015లో ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2005 - 2017 వరకు బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. ఆయన పూర్తిపేరు ఏచూరి సీతారామరావు. 1952 ఆగస్టు 12 చెన్నైలో వైదేహి బ్రాహ్మణులైన సర్వేశ్వర సోమయాజులు ఏచూరి,కల్పకం దంపతులకు జన్మించారు. తండ్రి సర్వేశ్వర సోమయాజులు ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్లో ఇంజినీర్‌గా పని చేశారు. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారిగా ఉండేవారు. ఏచూరి బాల్యం ఎక్కువగా హైదరాబాద్‌లోనే సాగింది. భాగ్యనగరంలోని అల్ సెయింట్స్ హైస్కూల్లో ఆయన మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్లో చేరారు. 1970లో సీబీఎస్సీ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఎకనామిక్స్‌లో బీఏ పూర్తి చేశారు. జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అనంతరం అక్కడే పీహెచ్డీ కోర్సులో చేరారు. అయితే అప్పటికే దేశవ్యాప్తంగా ఎమ్జర్గ÷న్సీ విధించడం.. ఏచూరీని అరెస్ట్ చేయడంతో పీహెచ్‌డీని కొనసాగించలేకపోయారు. సీతారం ఏచూరి రెండు వివాహాలు చేసుకున్నారు. ఆయన మొదటి భార్య ఇంద్రాణి మజుందార్ కాగా.. జర్నలిస్టు సీమా చిత్తీ రెండో భార్య. ఏచూరి రెండో భార్య సీమా చిస్తీ జర్నలిస్టు. తన భార్య తనకు ఆర్థికంగా సహకరిస్తుందని ఏచూరి ఒకసారి చెప్పారు. మొదటి భార్యకి ఒక కుమార్తె, కుమారుడు సంతానం ఉండేది. అయితే కుమారుడు ఆశిష్.. 2021 ఏప్రిల్ 22న కొవిడ్‌తో మరణించారు. తప్పు జరిగితే సహించలేని మనస్థత్వం ఏచూరిది. అందుకే చిన్నప్పటి నుంచే రాజకీయాల్లోకి రావాలనే కుతూహలం ఉండేది. విద్యార్థిగా ఉన్నప్పుడే ఎస్ఎఫ్ఎస్ఐ నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది.1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు కమ్మూనిస్టు భావజాలానికి ఆకర్షితులై సీపీఎంలో చేరారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**ఢిల్లీ జర్నలిస్టులతో సిఎం రేవంత్ రెడ్డి**

న్యూఢిల్లీ,సెప్టెంబర్12నిజం చెపుతాం

జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలకు ఢిల్లీ తెలుగు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. .ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు జర్నలిస్టులు న్యూ ఢిల్లీలో పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంతర్ రెడ్డి ని గురువారం కలిశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలకు గాను ఢిల్లీ జర్నలిస్టుల బృందం ఈ సందర్భంగా సీఎం రేవంతరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాత్రికేయుల ఇండ్లు, హెల్త్ కార్డ్స్, అక్రిడేషన్ల గురించి చర్చించారు. ముఖ్యంగా మీడియా అకాడమీకి రూ. పదికోట్లు ప్రకటించినందుకు జర్నలిస్టుల ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది.

# 17న ప్రజాపాలన దినోత్సవం

- పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఆవిష్కరించనున్న సిఎం
- ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,సెప్టెంబర్12నిజం చెపుతాం

తెలంగాణ విమోచన దినం..సందర్భంగా ఈనెల 17వ తేదీన నిర్వహించే ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఉదయం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లపై అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్షించారు. ప్రజా పాలన దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోఉన్నత స్థాయి అధికారుల సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవమైన 17వ తేదీన ఉదయం ముఖ్యమంత్రి అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అక్కడ పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను సి.ఎస్. ఆదేశించారు. సభా స్థలంలో మౌలిక సదుపాయాల కల్పన, ఆహ్వానితుల వాహనాలకు సరైన పార్కింగ్ సదుపాయం, శానిటేషన్, పీఏ సిస్టం, భద్రతా తదితర ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు.

# సిజెఐ చంద్రచూడ్ నివాసంలో వినాయక పూజ

**ప్రధాని మోడీ హాజరు కావడంపై విమర్శలు**

న్యూఢిల్లీ,సెప్టెంబర్12(నిజం చెపుతాం



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నివాసంలో జరిగిన వినాయక పూజలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. సిజెఐ ఇంటికి వెళ్లిన ప్రధాని మోడీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. న్యాయమూర్తులు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్టేనని ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ తెలిపారు. ప్రశాంత్ తన ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. ప్రైవేట్ మీట్ కోసం సిజెఐ చంద్రచూడ్ తన నివాసానికి మోడీని అనుమతించడం మంచిది కాదు అని, ఇలాంటి సమయంలో న్యాయవ్యవస్థపై ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని భూషణ్ పేర్కొన్నారు. సిజెఐ ఇంట్లో జరిగిన గణపతి పూజలో ప్రధాని మోడీ పాల్గొన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సిజెఐ ఇంటికి ప్రధాని వెళ్లడం ఎంత వరకు సరైందని నెటిజన్లు నిలదీస్తుండగా మరికొందరు సమర్థిస్తున్నారు. సిజెఐ ఇంట్లో ప్రధాని పూజలో పాల్గొనడం తప్పుడు సంకేతాలు ఎలా అవుతాయని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు.

# హైదరాబాద్ సీపీ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత

- పోలీసులతో బిఆర్ఎస్ నేతల వాగ్వాదం
- సిపికి ఫిర్యాదు చేసేందుకు వచ్చామన్న హరీష్ రావు
- దాడికి సిఎం రేవంత్‌దే బాధ్యతని విమర్శలు



హైదరాబాద్,సెప్టెంబర్12నిజం చెపుతాం

: హైదరాబాద్ సీపీ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది.సీపీ ఆఫీస్ కు వెళ్లిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తన ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూసైబరాబాద్ సీపీ ఆఫీస్ లో పాడి కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ ఉన్న పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. వారిని నిలదీసేలా మాట్లాడారు. కౌశిక్ రెడ్డితోపాటు హరీశ్ రావు, భారీగా బిఆర్ఎస్ నాయకులు సీపీ ఆఫీస్ కు వెళ్లారు. దీంతో హరీష్ రావుతో పాటు బీఆర్ఎస్ నాయకులను సైబరాబాద్ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గులాబీ నేతలకు పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

# కౌశిక్ రెడ్డి, గాంధీల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు


- ఇద్దరి ఇంటి వద్దా భారీ బందోబస్తు ఏర్పాటు
- తన ఇంటికి వస్తానని రానందుకు గాంధీ విమర్శలు
- అనుచరులతో కలసి నేరుగా పాడి ఇంటికి గాంధీ
- ఇరువర్గాల మొహరింపుతో ఉద్రిక్తత

హైదరాబాద్,సెప్టెంబర్12నిజం చెపుతాం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల వ్యవహారం రాజకీయంగా రచ్చకు దారితీసింది. నగరంలోని మాదాపూర్‌లో ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి అరికపూడి గాంధీ తన అనుచరులను వెంటబెట్టుకొని వెళ్లారు. దీంతో అక్కడ రచ్చరచ్చ జరిగింది. కౌశిక్ ఇంట్లోకి వెళ్లేందుకు అనుమతివ్వాలంటూ గాంధీ అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులను తోసుకొని లోపలకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలపై కోడిగుడ్లు, టమాటాలు విసిరినట్టుగా తెలుస్తోంది. ఆయన ఇంటి అద్దాలు కూడా పగిలినట్టుగా సమాచారం. ఊహించని పరిణామంతో అక్కడ బీతావాహ పరిస్థితి నెలకొంది.కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో నియంత్రించడం పోలీసులకు కూడా కాస్త కష్టంగా మారింది. అయినప్పటికీ పోలీసులు అరికపూడి గాంధీని అదుపులోకి తీసుకున్నారు. ఆయనను ఇంటికి తరలించారు. పాడి కౌశిక్ రెడ్డి తన ఇంటికి వస్తానని రాలేదు కాబట్టే తాను ఆయన ఇంటికి వెళ్లానని గాంధీ అన్నారు. నా ఇంటికి నువ్వు రాలేకపోయావ్.. నేనే మీ ఇంటికి వచ్చా. కౌశిక్ రెడ్డి ఒక బ్రోకర్. కౌశిక్ రెడ్డి వచ్చాక బీఆర్ఎస్ నాశనమైంది. అతడి వల్లే పార్టీ ఓడిపోయిందని అన్నారు. తన ఇంటిపై ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడిన ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. గాంధీ తన రౌడీలను తీసుకొని నా ఇంటి మీదకు వచ్చాడు. నాపై హత్యాయత్నం చేశారు. పోలీసులే దగ్గరుండి దాడి చేయించారు. ఈ చర్యకు కచ్చితంగా ప్రతిచర్య ఉంటుంది. రేపు ఏం జరుగుతుందో మీరు చూస్తారు.

# ఆహారశుద్ధి యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు

**చిన్నతరహా పరిశ్రమలపై సిఎం చంద్రబాబు సమీక్ష**



అమరావతి,సెప్టెంబర్12(నిజం చెపుతాం

ఏపీలో ఆహారశుద్ధి యూనిట్‌ల ఏర్పాటుకు అపారమై న అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. రైతులను ప్రోత్సహించేలా వీటిని ఏర్పాటు చేస్తామని అన్నారు. సచివాలయంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలశాఖ, ఆహారశుద్ధి పరిశ్రమలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఉపాధి కల్పనలో కీలకమైన ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటికి చేయూత ఇస్తుందన్నారు. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందిస్తే ఈ రంగం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. సవాళ్లతో దెబ్బతిన్న ఈ రంగాన్ని సరికొత్త విధానాల ద్వారా మళ్లీ గాడిన పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులను త్వరితగతిన పూర్తి సౌకర్యాలు కల్పించి పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామన్నారు. భూములు కలిగిన రైతులు, ప్రైవేటు భాగస్వామ్యంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం పార్కులు ఏర్పాటు చేసుకునే విధానాన్ని అమల్లోకి తేవాలని సూచించారు.

## అభయ హస్తం పథకం ద్వారా గ్యాస్ సబ్సిడీ ప్రొసిడింగ్ పత్రాలను రేషన్ డీలర్లకు అందజేసిన తహసిల్దార్ నరేందర్



మునుగోడు సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అభయహస్తం కార్యక్రమం ద్వారా కేవలం రూ.500/- లకే ఎల్పిజి సిలిండర్ ను అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుందిఈ పథకంలో ఎంపికైన లబ్ధిదారుల గ్యాస్ సబ్సిడీ మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను రేషన్ డీలర్లకు అందజేసిన మునుగోడు మండల తాహాశీల్దార్ నరేందర్రేపటి నుండి అన్ని గ్రామాలలో గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలు రేషన్ డీలర్లు అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు ఉడుత సైదులు ఆయా గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు...

## సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి పట్ల యంసిపిఐ(యు) విప్లవ జోహార్లు



మిర్యాలగూడ సెప్టెంబరు 12(నిజం న్యూస్)
సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహిస్తూ మృతి చెందిన కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి పట్ల యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య యం సి పి ఐ (యు) నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ యం సి పి ఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కామ్రేడ్ ఏచూరి కుటుంబ సభ్యులకు, సిపిఎం కేంద్ర, రాష్ట్ర కమిటీ కి, సిపిఎం శ్రేణులకు సానుభూతి తెలిపినారు. కామ్రేడ్ ఏచూరి మరణం ఇండియా లో నేడు నెలకొన్న రాజకీయ సంక్లిష్ట పరిస్థితుల్లో ఎంతో తీరని లోటు అని .కామ్రేడ్ ఏచూరి ఆగష్టు 19 నుంచి చికిత్స పొందుతూ నేడు మరణించిన తీరు భారత కమ్యూనిస్ట్ ఉద్యమం లో రెండొవ తరానికి చెందిన సిద్దాంత నిబద్దత కలిగిన నాయకున్ని భారత కమ్యూనిస్ట్ ఉద్యమం కొల్పోవటం బాధాకరం అని అన్నారు.


కామ్రేడ్ ఏచూరి పార్లమెంటు లో నిర్వహించిన పాత్ర కానీ దేశం లో క్లిష్ట రాజకీయ పరిస్థితులు నెలకొన్న సమయంలో కానీ బహూభాషా కోవిదుడిగా నిర్వహించిన పాత్ర యావత్ కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక చుక్కాని లా ఉండేది అని అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల యంసిపిఐ (యు) నల్లగొండ జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం తెలుపుతున్నది. విప్లవ వందనాలతో యంసిపిఐ (యు)తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య

## మహిళ సాధికారితే ప్రభుత్వ లక్ష్యం..ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



తుర్కపల్లి, సెప్టెంబర్ 12(నిజంచెపుతాం)
స్వరభారతి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం అధ్యక్షురాలు కొడారి సుమలత ఆధ్వర్యంలో పిలుపు సంస్థ సహకారం తో తుర్కపల్లి మండల కేంద్రం జె ఎం ఫంక్షన్ హాల్ లో స్వరభారతి రజతోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, మరో 70 సంవత్సరాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అందుకు కావలసిన సహాయ సహకారాలు ప్రభుత్వం నుండి ఎల్లవేళలా ఉంటాయానారు అందుకు ప్రభుత్వం పెద్దపిటా వేస్తుందని అన్నారు.ఇప్పటికే ప్రభుత్వం మహిళకు బస్సు ప్రయాణం ఉచితం గ చేసింది అని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను సంస్థ సభ్యులు కలిసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఆలేరు మార్కెట్ కమిటీ చేర్మన్ అయినాలా చైతన్య మహేందర్ రెడ్డి, తహసిల్దార్ దేశ్య నాయక్,ఎంపీడీఓ ఝాన్సీ,నాబార్డ్ డి డి ఎం వినయ్ కుమార్,పీలుపు సంస్థ వ్యవస్థాపకులు జనార్దన్,ఈ డి మామిండ్ల అమరేందర్ రెడ్డి,పోతరాజు కృష్ణ,పీలుపు సంస్థ సిబ్బంది, స్వరభారతి బుక్ కీపర్లు,సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి మహిళలకు భే షరతుగా క్షమాపణ చెప్పాలి



ఆలేరు సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)
బుధవారం నాడు కౌశిక్ రెడ్డి మహిళలను కించపరుస్తూ మాట్లాడిన వాక్యాలను ఖండిస్తూ మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ తరపున మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ నీలం పద్మ వారి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.మహిళలు ఎంతో పవిత్రంగా భావించి చీరలను,గాజులను,పువ్వులను ఎంతో పవిత్రంగా ధరిస్తారు.అలాంటి చీరలను గాజులను పూలను మీడియాకు చూపిస్తూ మగవాళ్లను ధరించమని మాట్లాడాడు గాజులు వేసుకొని చీర కట్టుకున్న మహిళలంటే ఎందుకు ఇంత చిన్న చూపనీ అన్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ ఇటీవల బస్సులో మహిళలు బ్రేక్ డాన్సులు వెస్తారని అనుచితమైన వ్యాఖ్యలు చేయడం ఎంతో దౌర్భాగ్యం అని,నీ తల్లి ,చెల్లె,నీ భార్య,నీ బిడ్డమ హిళలే కదా కౌశిక్ రెడ్డి మీ ఇంట్లో ఉన్న మహిళలకు ఒక న్యాయం నిన్ను హుజురాబాద్ నుండి గెలిపించిన మహిళలకు ఒక న్యాయమా నీ కాన్సెన్సీలో ఆ మహిళలే ఓటు వేసి గెలిపించారనీ ధ్వజమెత్తారు.నిన్ను నీ కాన్సెన్సీ లో తిరగకుండా మహిళలే చెప్పులతో కొడతారనీ వ్యాఖ్యానించారు.ఆ మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ గతంలో టిఆర్ఎస్ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రభుత్వ అధికారులతో కూడా అసభ్యకరంగా మాట్లాడారు.మహిళలను గౌరవించే సంస్కారం బిఆర్ఎస్ నాయకులకు లేదనీ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ తరపున కౌశిక్ మాటలను ఖండిస్తూ బే షరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలనీ నీలం పద్మ డిమాండ్ చేశారు.

## వాసవీ పరపతి సంఘం ఆధ్వర్యంలో నూతన ఎస్సై కి సన్మానం




ఆలేరు సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ రజనీకర్ ను ఆలేరు వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో వాసవి పరపతి సంఘం అధ్యక్షుడు సముద్రాల (ఐడియా) శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సారాబ్ సంతోష్,సభ్యులు సముద్రాల రవి,తోట ప్రశాంత్,బేలేదే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై యుగంధర్ ను సన్మానించిన వెల్వర్తి ముదిరాజ్ సంఘం సభ్యులు



వలిగొండ సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)
వలిగొండ పోలీస్ స్టేషన్ కు ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్ఐ యుగంధర్ గౌడ్ ను మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిట్టల గణేష్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తెపు శేఖర్, నిమ్మల శేఖర్, మారబోయిన అంజయ్య, మారబోయిన పరుశురాం, గుర్రాల రాములు, పిట్టల కుమార్, బుంగమట్ల వెంకటేష్, మారబోయిన మత్స్యగిరి, నిమ్మల ప్రసాద్, చెవ్వ నాగరాజు, నిమ్మల సురేష్, నిమ్మల నవీన్, చెవ్వ శివ, బొల్లెబోయిన వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ని సన్మానించిన ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్



ఆలేరు సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం నాడు ఆలేరు మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాయపురం నరసింహులు ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రజినీకర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించిన ఫోటోగ్రాఫర్లు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు తునికి దశరథ, శనిగరం శ్రీనివాస్, గుండు మధుసూదన్, కోలా నరేష్, ఆకుబత్తిని ప్రభాకర్ , సీసా రాజేష్, ఇప్పకాయల ప్రభాకర్, రాయపురం శేఖర్,వట్టిపల్లి శ్రీనివాస్,రాయపురం శ్రీనివాస్,గంజి వెంకటేష్,రాయపురం భాస్కర్,తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లిగా చాకలి ఐలమ్మ గారిని ప్రకటించి సచివాలయంలో విగ్రహాన్ని ప్రతిష్టాపించాలి

### తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ వడ్డేబోయిన శ్రీధర్



మోటకొండూరు: సెప్టెంబరు 11(నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ వడ్డేబోయిన శ్రీధర్ బుధవారం రోజు విలేకరులతో మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచితమైన పోరాటం చేసి ఆనాటి మహిళలకు" కొంగు నడుముకు చుట్టవే చెల్లెమ్మ కొడవలి చేతబట్టవే చెల్లెమ్మ అంటూ ఒక చేతిలో రోకలి బండ ఇంకో చేతిలో కారం ముద్దలు పట్టుకొని సాయుధ పోరాటం చేసి పెత్తందారి వ్యవస్థను రూపుమాపినటువంటి వీర నారి చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలని, సచివాలయంలో తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టాపించాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం వడ్డెబోయిన జహంగీర్,కాంబోజు శ్రీనివాస్,వడ్డేబోయిన నరసింహ,మరి కుక్కల మహేష్,వడ్డెబోయిన శీను,వడ్డేబోయిన శ్రీనివాస్ రజక సంఘం సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గారికి విప్లవ జోహార్లు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబరు 12(నిజం చెపుతాం)
ప్రపంచ మేధావి,సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి మృతికి సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ, బీబీనగర్ మండల కమిటీ తరపున విప్లవ జోహార్లు తెలియజేస్తున్నామని, వారి ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ తెలియజేశారు. గురువారం రోజు బీబీనగర్ సిపిఎం మండల కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి మృతికి సంతాపం ప్రకటిస్తూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం నర్సింహ మాట్లాడుతూ... మార్క్సిజం పట్ల అపారమైన పట్టున్న గొప్ప సైద్ధాంతిక వేత్త, సిపిఎం అగ్ర నేతలు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య,మాకినేని బసవపున్నయ్య, హరికిషన్ సింగ్ సర్జిత్ గార్ల పర్యవేక్షణలో భారత దేశం, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో గుర్తించగలిగిన గొప్ప నాయకుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి గారిని అన్నారు. వారి అకాల మృతి ప్రపంచవ్యాప్తంగా దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలకు కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. ఎంతటి సమస్యనైనా ఇట్టే సామాన్యుడికి కూడా అర్థం అయ్యేలా వివరించగల నైపుణ్యం ఉన్న మేధావని అన్నారు.పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయం సోషలిస్టు వ్యవస్థ మాత్రమేనని తుది శ్వాస విడిచే వరకూ మనసా,వాచా,కర్మణా అలుపెరుగని సైద్ధాంతిక పోరాటం చేసిన మార్క్సిస్టు అని, నేపాల్ లో మావోయిస్టులతో చర్చలు జరపడంలో అక్కడ ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్రను పోషించిన నాయకుడని,పార్టీ లో అగ్ర నాయకులు మొదలుకొని సాధారణ కార్యకర్త వరకు ఉన్న పార్టీ శ్రేణులను ఆత్మీయంగా పలకరించడం ఆయన నైజం మని వారి ఆశయాలను కొనసాగించడానికి సిపిఎం పార్టీ యావత్ దేశవ్యాప్తంగా కృషి చేస్తుందని నర్సింహ తెలియజేశారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,సిపిఎం నాయకులు వల్దాస్ హరికృష్ణ,మంద కిరణ్ కుమార్,మునావత్ అశోక్,పబ్బతీ యాదగిరి,వోల్దాసు బావ, పొన్నం మల్లేష్, ఎల్ బాలయ్య,పురుషోత్తం,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు



వలిగొండ సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)
సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి మరణం దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ఐఎఫ్ట్ యూ జిల్లా నాయకులు శీలం స్వామిలు అన్నారు. మండల కేంద్రంలోని సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం సిపిఎం ఉద్యమానికే కాకుండా దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని, దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. గత 40 సంవత్సరాల నుండి దేశ రాజకీయాల్లో విద్యార్థి ఉద్యమాల నుండి మొదలుకొని యువజన, కార్మిక ప్రజా పోరాటాల్లో కీలక పాత్ర పోషించారని దేశం ఒక సామాజిక వేత్తను కోల్పోయిందని అన్నారు. రాజ్యసభ సభ్యులుగా దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడి కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని మెడలు వంచడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకున్ని కోల్పోవడం ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు, కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటని, ఆయన ఆశయ మార్గంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అప్పుడే ఆయన ఆశయాలను సాధించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సహాయ కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి, నాయకులు వేముల లక్ష్మయ్య, చింతల నర్సింహ, పోలేపాక గణేష్, బత్తుల వెంకటేశం, సీఐటీయూ పట్టణ నాయకులు సింగారపు వెంకటేశం, ఈతాప శ్రీనివాస్, మేకల మల్లేశం, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మైసోళ్ల నరేందర్, సాయికుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రతిష్టను దిగజారుస్తున్న రాహుల్ గాంధీ



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 12,(నిజంచెపుతాం):
గట్టుపల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశంపై విమర్శలు చేసిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీ భారతదేశ సంస్కృతి సంప్రదాయాలని విమర్శిస్తూ జాతి ఐక్యతను దెబ్బతీసే విధంగా ప్రాంతీయ వాదం రెచ్చగొట్టే ఆలోచన,కుట్రతో భారతీయులను అవమానపరిచే విధంగా మాట్లాడే విధానం భారత ప్రజలతో పాటు ప్రపంచం మొత్తం గమనించింది.భారత వ్యతిరేక దేశాల తో చేతులు కలిపి దేశాన్ని ఆస్థిరత్వపాలు చేసి విచ్చిన్నం చేయాలని కుట్రతో వ్యవహరించడం బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తూంది.భారతదేశాన్ని, భారత పౌరులని అవమానపరిచిన రాహుల్ గాంధీ మాటలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించక పోవటం దురదృష్టకరం.ప్రతిసారి భారత్ కు వ్యతిరేకంగా విదేశాలలో రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలను ఖండిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను 11వ స్థానం నుంచి ఐదో స్థానానికి తీసుకువచ్చిన భారతీయ జనతా పార్టీ కీర్తిని ప్రశంసించకుండా రాహుల్ గాంధీ ఏ విధంగా మాట్లాడడం దురదృష్టకరమని తెలియజేశారు జిల్లా మండల బూత్ స్థాయి కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఓ బొజ్జ గణపయ్యా... మా పూజలు అందుకోవయ్యా



పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 12 నిజం చెపుతాం:

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వాడవాడలా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది పెన్ పహాడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తండాలలో వినాయకుని ఘనంగా పూజలందుకుంటున్నాడు కార్యక్రమంలో భాగంగా ధూపహాడ్ గ్రామంలో అశోక్ నగర్ లో సీనియర్ జర్నలిస్టు చెరుకుపల్లి నాగేశ్వరరావు, ధర్మపత్ని ధనలక్ష్మి, మాత చెరుకుపల్లి సావిత్రమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎటువంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాల్లో పెన్పహాడ్ పోలీసు వారు ఎస్సై పరిక రవీందర్ ఆధ్వర్యంలో గట్టిండిగా ఏర్పాటు చేసినారు

# కే.కే.ఆర్ .అపార్ట్మెంట్లో ఘనంగా గణేష్ నిమగ్న ఊరేగింపు.



నేరేడుచర్ల 12/ నిజం చెపుతాం న్యూస్:

కొణతం కృష్ణారెడ్డి అపార్ట్మెంట్లో ఉన్నటువంటి వినాయకుడు అంగరంగ వైభవంగా మేళతాళాలతో కోలాటం లతో కనీ విని ఎరుగని రీతిలో ఘనంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, కొణతం కృష్ణారెడ్డి, దుర్గారావు, శ్రీకాంత్ ,రవి, పూర్ణ చంద్రారెడ్డి, రంగారెడ్డి ,తాళ్ల రామకృష్ణారెడ్డి, అప్పి రెడ్డి, మెట్టు వేణుగోపాల్ రెడ్డి , గోలి సైదిరెడ్డి కట్టా శ్రీనివాస్ రెడ్డి చెరుకూరి రవికుమార్ నారాయణరెడ్డి ,శంకర్, సంధ్య , మన్యం అనుపమ గౌరోజు,కవిత, రవళి, సీతమ్మ, జంగిలిఝాన్సీ, శ్రీదేవి, కవిత, శైలజ, లావణ్య, రమాదేవి, చంద్రకళ, శ్రీలత, లక్ష్మి, రామ నర్సమ్మ ,సుధారాణి, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మార్కండేశ్వర దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక



అధ్యక్షులుగా,సూరపల్లి కుచేలు

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్12,(నిజంచెపుతాం)

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం శ్రీ మార్కండేశ్వర దేవస్థానం నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా సురెపెల్లి కుచేలు,ఉపాధ్యక్షులుగా చెరుపల్లి లక్ష్మయ్య,మిర్యాల రాజరత్నం,కార్యదర్శిగా గుర్రం వెంకటేశం, కోశాధికారిగా ఏలె నరసింహ్మ,సహాయ కార్యదర్శిగా చిలుకూరి శ్రీనివాస్,ప్రచార కార్యదర్శులుగా మాకం శ్రీను,కర్నాటి నవీన్,సభ్యులుగా మాకం యాదగిరి, దోర్నాల అంజయ్య,గంజి రాములు,పున్న విజయకుమార్,మాకం రామకృష్ణ, సూరెపెల్లి రాములు,సురెపెల్లి జవహర్,సింగం భాస్కర్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన ధర్నా



నల్లగొండ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన

అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర కు వినతి పత్రం అందజేసిన మాలలు

మునుగోడు సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం): ఒకటి ఆగస్టు 2024 తేదిన ఎస్సీ, ఎస్టీ కులాలను వర్గీకరణ చేయుటకు రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 పరిగణలోకి తీసుకోకుండా రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసుకోవచ్చని గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనలను అన్ని రాష్ట్రాలలో మెజారిటీ దళితులు, గిరిజనులు, మెజారిటీ పార్లమెంటు సభ్యులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘాలు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా, బహుజన సమాజ్ పార్టీ, అధ్యక్షురాలు మాయావతి,సమాజ్ వాది పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్, లోక్ జనశక్తి పార్టీ చిరాగ్ పాశ్వాన్, ఆజాద్ భీమ్ ఆర్మీ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆజాద్, సమతా సైనిక్ దళ్, అఖిలభారత అంబేద్కర్ యువజన సంఘాలు వ్యతిరేకస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ రిజర్వేషన్ల వ్యతిరేక పోరాట సమితి జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకస్తూ గత నెల రోజులుగా దేశవ్యాపితంగా నిరసన కార్యక్రమాలు ఆందోళనలు జరుగుచున్నాని ప్రజల మనోభావాలను, అర్థం చేసుకొని రిజర్వేషన్ని వర్గీకరణ చేయరదని .సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరినారు.ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా రాష్ట్ర కార్యదర్శి తెలగమల యాదగిరి, మునుగోడు మాల మహానాడు మండల అధ్యక్షుడు చలి చీమల యాదగిరి, మండల కార్యదర్శి బేరి రవీందర్, కాశీ మల్ల అనిల్, పెరమళ్ళ ప్రమోద్ కుమార్, బెల్లం బాల శివరాజ్, బొల్లు సైదులు, మాడుగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## వక్స్ బోర్డ్ సవరణలచట్టాన్ని కేంద్రం ఉపసహరించుకోవాలి



కాంగ్రెస్ పార్టీ మునుగోడునియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి,రహీం షరీఫ్

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 12,(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండలంకేంద్రం కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి,రహీంషరీఫ్,విలేకరులతో మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్స్సవరణల చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని మతస్వేచ్ఛలో జోక్యం చేసుకుంటుందని,వక్స్ బోర్డు స్వతంత్రను దెబ్బ తీస్తుందిఅని అన్నారు.ఈచట్టం మైనార్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తుందని అందుకే కేంద్ర ప్రభుత్వం ఈచట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్రప్రభుత్వని డిమాండ్ చేశారు.

# సహారా అపార్ట్మెంట్లో వినాయక చవితి దశమ వార్షికోత్సవాలు



మిర్యాలగూడ సెప్టెంబర్ 12 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం సహారా అపార్ట్మెంట్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు చేపూరి నాగరాజు, గుండా రామ్మూర్తి తెలిపారు.ప్రతి సంవత్సరము వినాయక చవితి నవరాత్రి దశమ వార్షికోత్సవ ఉత్సవాలను సహారా అపార్ట్మెంట్లోని కుటుంబ సభ్యుల సహకారంతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే నవరాత్రి ఉత్సవాలు చివరి రోజున సుమారు 1000 మందికి సామూహిక అన్నదాన వితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహిన్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండూరు రంగయ్య, కక్కినేని భాస్కర్ రావు, గుడిపాటి ప్రకాష్, గూడ ఆంజనేయులు, గుండా గోపయ్య, పోలిశెట్టి యల్లయ్య, చీదెళ్ల హరి ప్రసాద్, బ్రహ్మదేవర శ్రీనివాస్, కందూరి గంగాధర్, బానోతు సైదా నాయక్, రాంబాబు, ఓరుగంటి సత్యనారాయణ, టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ జిల్లా సాధన సమితి: సమస్యలన్నీ పరిష్కారమవ్వాలి



మిర్యాలగూడ సెప్టెంబర్ 12 (నిజం న్యూస్)

మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ నాయకులు గురువారం నూతన సబ్ కలెక్టర్ ను కలిసి ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ రాజు, మారం శ్రీనివాస్, మాలోత్ దశరథ్ నాయక్, డాక్టర్ ముని ర్, కోల సైదులు, రతన్ సింగ్ నాయక్, తాళ్ల పల్లి రవి, మాడుగుల శ్రీనివాస్, బంటు సైదులు వంటి నేతలు పాల్గొన్నారు.వీరంతా కొత్త సబ్ కలెక్టర్ కు నోట్ పుస్తకాలు, పెన్నులు అందించి వినతి పత్రం సమర్పించారు. వీరు మాట్లాడుతూ, “మిర్యాలగూడ, సాగర్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు స్థానికంగా పరిష్కారం కావాలి. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి వ్యయ ప్రయాసలకు లోనవకుండా, డివిజన్ కార్యాలయంలోనే సమస్యలు పరిష్కారం కావాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి” అని సూచించారు.జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదన చేసేందుకు అవగాహన కల్పించాలని కోరుతూ, “భూసమస్యలు, ట్రాఫిక్ సమస్యలు, యువతలో గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకం నివారించేందుకు తగు చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు నిజమైన పేదలకు చేరేలా చూడాలి” అని వారు పేర్కొన్నారు.

## ఢిల్లీలో పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్షన్ సొసైటీ వారి చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకం



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 12,(నిజంచెపుతాం):నేషనల్ ఫిక్కీ ఫ్లో అనుష్కం ఢిల్లీలో నిర్వహించిన ఎగ్జిబిషన్ లో పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్,ఇక్కత్,ప్రొడక్షన్ సొసైటీ పుట్టపాక చేనేత వస్త్రాలను ప్రదర్శించినారు. పుట్టపాకలో తయారైన తేలియా రుమాల్ వస్త్రాలను సిల్క్,చీరలు,ఫ్యాబ్రిక్స్,డ్రెస్ మెటీరియల్,దుపట్టాలు,డబల్ ఇక్కత్ చీరలు,సికో అండ్ సిల్క్ ఫ్యాబ్రిక్స్,మొదలైనవి వస్త్రాలను అమ్మకం జరిపినారు.చేనేత వస్త్రాలకు తగు ప్రాధాన్యత నిస్తూ ఢిల్లీలో వస్త్రాల అమ్మకాలకు అవకాశం కల్పించిన ఫిక్కీ ఫ్లో సభ్యులు మ్రినాలని శాస్త్రి హైదరాబాద్,శీతల్ టిబ్రివాల ఢిల్లీ వారు సహకరించి,ఢిల్లీలో నేషనల్ ఫిక్కీ ఫ్లోలో ఎగ్జిబిషన్ నిర్వహించటకు అవకాశం ఇచ్చి చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ అవకాశం కల్పించి,చేనేత కళాకారులకు పని కల్పించే విధంగా చేస్తున్నందున వారికి పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్,ఇక్కత్ ప్రొడక్షన్స్ సొసైటీ అధ్యక్షులు శ్రీమతి సామల విజయలక్ష్మి ధన్యవాదాలు తెలియజేసినారు. ఈయొక్క ఎగ్జిబిషన్లో సామల విజయలక్ష్మి తో పాటు సామల భాస్కర్,హర్షిత్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, సెప్టెంబర్12 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట పట్టణం శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన కొన్యాల నరసింహారెడ్డి కుమారుడు ఇటీవల మరణించారు వారి కుటుంబ సభ్యులను గురువారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య,ఆలేర్ మార్కెట్ మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్,మిట్ట వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్ ఆవుల సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మహేష్ గౌడ్



ఆలేరు సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పులిపలుపుల మహేష్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 4 రక్త దాన శిబిరాలు నిర్వహించి అత్యధిక యూనిట్స్ డొనేషన్ చేసినందుకు గాను జనగాం జిల్లా వైద్యాధికారి డాక్టర్ దివ్య వారికి ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు స్వచ్ఛంద సంస్థలు, బంధుమిత్రులు అభినందనలు తెలియజేశారు.

# గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



యాదగిరిగుట్ట,సెప్టెంబర్12( నిజంచెపుతాం) గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖంగా ఉండాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం శివనగర్ కాలనీలో శ్రీ లక్ష్మి గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలునిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ను శాలువతో సత్కరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య,మిట్ట వెంకటయ్య,మున్సిపల్ కౌన్సిలర్లుతాళ్లపల్లి నాగరాజు,ఆవుల సాయి మరియు ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎర్ర గోకుల సత్తమ్మ దశ దిన కర్మలో పాల్గొన్న బహుజన నేతలు



రాజపేట,సెప్టెంబర్12 (నిజంచెపుతాం)

రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఎర్ర గోకుల జస్వంత్, నాగార్జున మాతృ మూర్తి సత్తమ్మ దశదినకర్మ గురువారం నిర్వహించగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్,ఎం ఇ ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ ఇంజ మహేష్, ఎమ్మెస్ ఎఫ్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కోయ బాల రాజు పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు.

## నీరు నిలిచి దెబ్బతిన్న పత్తి పంటను సందర్శించిన: మండల వ్యవసాయ అధికారి



మునుగోడు సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం): మునుగోడు మండలం సోలిపురం గ్రామంలో పత్తి పంట పొలాలు సందర్శించడం జరిగినది. కొన్ని చోట్ల పత్తి పంట దెబ్బతినడము జరిగినది. అధిక తేమ ఉండడం వల్లన పత్తి పంట వడలిపోవడం మొక్కలు చనిపోవడం కొన్ని చోట్ల ఎండు తెగులు రావడం జరిగింది. నివారణ కోసం పత్తి మొక్కల వేర్లు బాగా తడిసేటట్లు ఒక లీటరు నీటికి 3 గ్రాముల %జ.నా.జ% (కాపర్ ఆక్సిక్లోరైడ్) ను కాండం మొదలు లో తడిచేలాపోసుకోవలెను. పత్తి పంట మళ్లీ మామూలు స్థితికి రావడానికి లీటరు నీటికి 13:0:45 లేదా 19:19:19 ని 10 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. 7 రోజులకు ఒకసారి పత్తి పంటలో కలుపు ఉంటే తీసుకోవాలి మరియు భూమి లోని తేమ పోకుండా గోర్రు లేదా గుంటక తోలుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి %వా%. పద్మజా రైతులకుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి %వీ%. నర్సింహ్మా, రైతులు నకిరెకంటి యాదయ్య, బాలం నర్సింహ్మా, యాదయ్య, జగన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే సోలిపురం, కిష్టపురం, ఇప్పర్తి గ్రామాల రైతులవి రుణమాఫీ రైతుల వివరాలు సేకరించి ఆప్ లో చేశారు...

# బెల్ట్ షాపుల నిషేధంపై సింగారంలో ర్యాలీ, నలుగురికి సన్మానం



మునుగోడు సెప్టెంబర్ 12 (నిజం చూద్దాం): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మునుగోడు మండలం సింగారం గ్రామంలో బెల్ట్ షాపులలో మద్యం అమ్మకూడదని గ్రామ అభవృద్ధి కమిటీ అధ్వర్యంలో చౌరస్తాలో ప్రత్యేక సమావేశం నిర్వహించిన అనంతరం ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛందంగా బెల్టు షాపులను మూసివేసిన నలుగురిని శాలువాలతో సన్మానించారు. గ్రామంలో నూరు శాతం మద్యం అమ్మకాలను నిషేదించి అందరికి ఆదర్శంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. మండల కాంగ్రెస్ అద్యక్షుడు భీమనపల్లి సైదులు పాల్గొని మాట్లాడుతూ...గ్రామాలలో మద్యం అమ్మకాలను పూర్తిగా నిషేదించాలనేది ఎమ్మెల్యే లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలగోని సత్యం , బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, గ్రామ మాజీ సర్పంచులు కోడి చంద్రయ్య, పోగుల జానకీప్రకాశ్, జిల్ల లక్ష్మమ్మ వెంకటేష్, ఉప్పునూతల రమేష్, మునుగోడు, చీకటిమామిడి మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న, పాలకూరి యాదయ్య, నాయకులు జాన్ రెడ్డి, వెంకన్న, భద్రయ్య, రమేష్, రామ్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మరెడ్డి, కృష్ణయ్య, నరేందర్, వెంకన్న, ఆంజయ్య, సాయి, రవి, కాంగ్రెస్, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు...

## బస్సుల పునరుద్ధరణకు డిపో మేనేజర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



వలిగొండ సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం)

మండలంలోని వెల్వర్తి గ్రామానికి బస్సుల పునరుద్ధరణ కొరకు గురువారం యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ విషయంపై డిపో మేనేజర్ బస్సుల పునరుద్ధరణ కోసం సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బైరు సైదులు, చెవ్వ రాజు, దుడ్డు రమేష్, మల్లం ఉపేందర్ బొజ్జ కిష్టయ్య, బూడిద జహంగీర్ ఎడవల్లి స్వామి, బోదాసు రాజు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర యూత్ మండపం దగ్గర అన్నదానం



మునుగోడు సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం) మునుగోడు మండలం చొల్లెడు గ్రామంలో విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద 6వ రోజు కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, కమిటీ యూత్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు...

## మతం ఏదైనా, కులం ఏదైనా భక్తి ఒక్కటే..



పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 12 నిజం చెపుతాం:

కుల మతాలకు మతం ఏదైనా కులం ఏదైనా భక్తి ఒక్కటే కుల మతాలకు అతీతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు గణేష్ కమిటీ అధ్యక్షులు ఎస్.కె గవాన్ పాషా సూర్యాపేటపట్టణంలోని 28వ వార్డు జే జే నగర్ కు చెందిన ఎస్.కె గవన్ పాషా గత నాలుగు సంవత్సరాలుగా కులమతులకతీతంగా గణేష్ నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాడు. హిందువులే కాదని ముస్లిమ్స్ కూడా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించవచ్చని సాటి చెప్తున్నాడు.తాను నివాసం ఉంటున్న సూర్యపేట జై జై నగర్ కాలనీలో అతనే వినాయకుని విగ్రహాన్ని తీసుకొచ్చి పలువురుతో కలిసి వినాయక ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి ప్రతిరోజు పూజలు నిర్వహించడమే కాకుండా,,, గణేష్ స్వామి వద్ద అన్నదాన కార్యక్రమాలు ఎన్నో రకాల పిండి వంటకాలతో ఎంతో ఘనంగా నిర్వహించడం విశేషం.ఈ సందర్భంగా గణేష్ కమిటీ అధ్యక్షులు ఎస్.కె గవన్ పాషా మాట్లాడుతూ దేవుడు అందరూ ఒకటేనని అందుకే ప్రతి ఒక్కరి మనోభావాలను తాను గౌరవిస్తానని హిందూ ముస్లిం భాయ్ భాయ్ గా ఉండాలని అందుకే హిందువుల నిర్వహించే పండుగలను కూడా తాను నిర్వహిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా నవరాత్రుల సందర్భంగా మా కాలనీలో వినాకుడి విగ్రహంను చుట్టుపక్కల ఉన్న విగ్రహాల కన్నా తమదే పెద్ద విగ్రహంగా ఉండాలని పోటీపడి మరీ భారీ లంబోదరుడిని కొనుగోలు చేస్తాను అన్ని అన్నారు.అయితే గల్లిగల్లీకి, వాడకో వినాకుడి విగ్రహంను పెడుతున్న ఈరోజుల్లో.. ఆ కాలనీలో మాత్రం ఒక్కటే గణపతి విగ్రహం ఉంటుంది. కుల, మతాలకు అతీతంగా..ఆ ఆ కాలనీ భక్తులందరూ ఘనంగా గణపతికే పూజలు చేస్తారు. అదేవిధంగా నేను ఈ పండుగ ని చేయడానికి నాకు సహకరించిన నా వార్డ్ ఆడపడుచులకి కమిటీ సభ్యులు ఎం.డి.మోహినోద్దీన్ గారికి నక్కపోతు శ్రీనివాస్,లక్ష్మినారాయణ,వీర కుమార్, బొల్లికొండ వీరస్వామి ,గార్లకి మరియు పెరు పెరున అందరికి ధన్యవాదాలు తెలియ చేశారు.

## అడుగునపడ్డ హరితహారం



బొగ్గు పాలవుతున్న స్వచ్ఛతనం పచ్చదనం

మద్దిరాల సెప్టెంబర్ 12 నిజం చెపుతాం


సూర్యాపేట జిల్లా.... మద్దిరాల మండల గ్రామాలలో గత బి.ఆర్ ఎస్. ప్రభుత్వం తోపాటు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు

నేటి మొక్కలే రేపటి వృక్షాలు

పర్యావరణ పరిరక్షనే తక్షణ కర్తవ్యం అంటూ ముందుకు వెళ్తుంటే సూర్యాపేట జిల్లా... మద్దిరాల ... మండల గ్రామాలనే కాక .తుంగతుర్తి నియోజకవర్గ స్థాయిలో కలప వ్యాపారులకు అడ్డు అదుపు లేదు పక్క జిల్లా మహబూబాద్ లేని బొగ్గు బట్టీలు ఇక్కడ ఎందుకు వెలిశాయి ఆ జిల్లాలో ఇవ్వని పర్మిషన్ లు ఇక్కడ ఎందుకు ఇస్తున్నారో

ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులకే తెలియాలి ?... ఫారెస్ట్ అధికారులు ఇచ్చిన పర్మిషన్ కూడా బొగ్గు బట్టీలకు ఉపయోగించాల్సిన కలప కంప చెట్లకు సంబంధించి ఒకటి రెండు జాతుల చెట్లలకు మాత్రమే పర్మిషన్ ఉండగా వాటిని ఆసరా తిసుకొని మిగతా వేప చెట్లు చింత చెట్లు రకరకాల సమాజానికి పనికి వచ్చే మహా వృక్షాలను సైతం కొట్టి బొగ్గు బట్టీలు పెట్టి సొమ్ము చేసుకుంటున్న బొగ్గు వ్యాపారులు.. భవిష్యత్తు తరాలకు వివిధ రకమైన చెట్లు కనుమరుగు అవడమే కాక వృక్షాలు తగ్గడంతో మానవ మనుగడకే ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాలు చెప్పుకుంటూ వస్తూనే ఉన్నాయి. అదేవిధంగా గత ప్రభుత్వం హరితహారం పేరుతో అదేవిధంగా ఇప్పుడున్న ప్రభుత్వం స్వచ్ఛతనం పచ్చదనం అనే నినాదంతో ముందుకు వెళ్తుంటే అక్రమార్కులు మాత్రం ఆగడం లేదు ఇకనైనా ఫారెస్ట్ అధికారులు స్పందించి అక్రమార్కులపై ఉక్కు పాదం మోపితే గాని.. నిజం కానీ స్వచ్ఛతనం పచ్చదనం పరిస్థితి

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుపంపిణీ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి



నేరేడుచర్ల 12 / నిజం చెపుతాంన్యూస్:

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామపంచాయతీ ఆవాస గ్రామం తోకల వారి గూడెం గ్రామనికీ చెందిన తోకల సైదమ్మ భర్త రాజయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 32,500 ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి డైరెక్టర్లు మచ్చ శ్రీనివాస్ దేవులపల్లి శంకరాచారి మాజీ సర్పంచ్ చింతమల్లసైదులు గజ్జల కోటేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సోమయ్య రేఖ సైదులు పగిడిపల్లి శ్రీనివాస్ నవీన్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి లో వినాయక మండపాల వద్ద భక్తుల ప్రత్యేక పూజలు



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 12 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద అంబటి గీత రవి దంపతులు ,గోపారపు ఇందిరా సత్యనారాయణ దంపతులు గురువారం వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, పారాయణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వినాయక కమిటీ సభ్యులు ఎల్లబోయిన బిక్షం, ఈగ నాగన్న, తాటికొండ సీతయ్య, ఓరుగంటి శ్రీనివాస్, మాశెట్టి వెంకన్న, సురేష్, ఓరుగంటి సుభాష్, తల్లాడ సూర్య కళ బండారు విజయ పోలవరపు సరస్వతి నిర్మల తల్లాడ పద్మ రాణమ్మ సునీత తదితరులు పాల్గొన్నారు.

## నూతన అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా ఇరుముడి మహెూత్సవం..



శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో.

గురుస్వామి చిన్న పల్లిశ్రీనివాస్ ద్వారా ఇరుముడి మహెూత్సవం.

నేరేడుచర్ల 12(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నూతన అయ్యప్ప స్వామి దేవాలయంలో మొదటిసారిగా ఇరుముడి మహెూత్సవ కార్యక్రమం అయ్యప్ప స్వామిఆలయ కమిటీ అధ్యక్షులు కొణతం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిందిఈరోజు నూతన అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవ సందర్భంగా అయ్యప్ప స్వామి మాలలు వేసుకున్న స్వాములకు 41 వ రోజు దీక్ష కావటంతో అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టడం జరిగింది నూతన అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకోవడం అయ్యప్ప స్వాములకు సంతోషంగా ఉందని నూతన అయ్యప్ప స్వామి దేవాలయం గురుస్వామి చిన్నపల్లి శీను అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టి స్వాములకు ప్రత్యేక పూజ అభిషేకాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు సభ్యులు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ వ్యవసాయస్థితిగతులను అధ్యయనం చేసిన వ్యవసాయ విద్యార్థులు



గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సిహెచ్ నరేష్ ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల 12(నిజం చెపుతాం న్యూస్): రూరల్

నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో కె వి కె గడ్డిపల్లి శాస్త్రవేత్తల ఆధ్వర్యంలోగ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మండ్సుర్ మధ్యప్రదేశ్ కు చెందిన బి యస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ (%ూ=ూ%) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కె.వి.కె, గడ్డిపల్లి ఉద్యాన శాస్త్రవేత్త సిహెచ్. నరేష్ తెలిపారు. దాచారం గ్రామం నందు నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు లో పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు గ్రామ పటం ద్వారా గ్రామం నందు గల మౌలిక సదుపాయాలు, వసతులు వ్యవసాయ నందు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని సదస్సు నందు వివరించడం జరిగింది.గ్రామంలో పండించే పంటల గురించి వివరిస్తూ, రైతులు ఎక్కువగా సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపడం లేదని, రసాయనాలు వలన భూసారం తగ్గి దిగుడులు తగ్గుతున్నాయని వివరిస్తూ, కొద్ది మొత్తంలో అయినా రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలని సూచించారు

కార్యక్రమంలో పాల్గొన్న సి.హెచ్. నరేష్, కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి చేపడుతున్నటువంటి కార్యక్రమాల గురించి, తెలియజేస్తూ రైతులు ఆయిల్ పాం, కూరగాయలు మరియు పూల తోటల సాగు చేపట్టి అధిక నికర ఆదాయం పొందవచ్చు అని పంట మార్పిడి వలన జరిగే ఉపయోగాలు, భూసార పరీక్ష వలన జరిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆకుల నరేష్, కెవికె, గడ్డిపల్లి ప్రోగ్రాం అసిస్టెంట్ మాట్లాడుతూ రైతులు సరైన అవగాహన లేక రసాయన ఎరువులు వాడుతున్నారని దీని ద్వారా చీడపీడల ఉధృతి ఎక్కువ అవుతున్నాయని సమగ్ర ఎరువుల యాజమాన్యం మరియు ఇతర పంట సాగు గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో రైతులు రామకృష్ణ వెంకటేశు సాంబయ్య నాగరాజు వినోదు గోపాల్ ఎల్లయ్య సోమయ్య తదితరులు మరియు వ్యవసాయ విద్యార్థులు ఈశ్వర్, ఆదినాథ్, అజయ్ గుప్తా, మహేష్ పాల్గొన్నారు.గ్రామీణ విశ్లేషణ పటం ద్వారా అవగాహనా కలిపిస్తున్న వ్యవసాయ డిగ్రీ విద్యార్థులు కె.వి.కె శాస్త్రవేత్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## వన మహెూత్సవ కార్యక్రమంలో మొక్కల పంపిణీ కార్యక్రమం..

### మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ఆధ్వర్యంలో



నేరేడుచర్ల 12 నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో వన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 8 వవార్డు 11 వ వార్డు ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత మొక్కల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది మానవుని మనుగడకు చెట్లు ఎంతో ఆధారపడతాయని మొక్కల సంరక్షణ వాటిని కాపాడడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యతగా ఉండాలని ప్రతి ఇంటిలో మొక్కలు పెంచుకొనటం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకొని ఆరోగ్యవంతమైనటువంటి జీవితాన్ని గడపగలమని వారు అన్నారు ప్రతి ఇంటిలో రోడ్డు వెంబడి మొక్కలు నాటి వాతావరణ కాలుష్యం పర్యావరణ పరిరక్షణ ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నది అని వారుఅన్నారు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు ఈ పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ అశోక్ రెడ్డి క ఎస్.కె నజీర్ శివలక్ష్మి సైదులు ఎస్కే జానీ శ్రీను కొదమగుండ్ల నగేష్ రాంబాబు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది..



సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి.

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 12 నిజం చెపుతాం

నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు అనేకమంది తమ ప్రాణాలను అర్పించి భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం కొనసాగించారని అన్నారు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సౌర్య యాత్ర గురువారం కొత్తగూడెం గ్రామానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ మాజీ ఎంపీ భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తర్వాత ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా ఈ ప్రాంతంలో 10 లక్షల భూములను పేదవారికి పంచడం జరిగింది 4000 మంది అమరవీరుల అమరవీరుల బలిదానంతో 3000 గ్రామాలు గ్రామ స్వరాజ్యాన్ని సాధించాయని అన్నారు వారికి వత్తాసుగా ఉన్న దొరల ఆగడాలను ఎదిరించడం కోసం ఈ ప్రాంతంలో ఉన్న కమ్యూనిస్టు నాయకులు ప్రజలను చైతన్యపరిచి భాంచంద్ దొర నీ కాలు మొక్కుతా అన్న బడుగు జీవులకు బంధువులు ఇచ్చి తిరుగుబాటు చేశారని దానివల్లనే నైజాములు మన ప్రాంతం నుండి పారిపోయారని అన్నారు కానీ ఇప్పుడున్న బిజెపి పార్టీ తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించి ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులు పోరాటం చేశారని మతాలకు రుద్దడం దురదృష్టకరమని ఆయన అన్నారు ఇప్పటికైనా పాలకులు పేద ప్రజలకు మధ్యతరగతి వర్గాలకు ఉపయోగపడే చట్టాలను రూపొందించాలని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రజా పాలన కొనసాగించాలని దోపిడిని నివారించే సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ పులుసు సత్యం స్థానిక నాయకులు తాటి విజయమ్మ పళ్ళ సుదర్శన్ ముత్తయ్య మల్లయ్య లింగయ్య పాపయ్య తోపాటు ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ కట్టా నరసింహ ఇతర కళాకారులు పాల్గొన్నారు..

## మేజర్ గ్రామ పంచాయతీ లో కుక్కలు.. కోతుల బెడదను అరికట్టాలి



ఎంపీఓ ని నిలదీసిన రాపోలు నవీన్ కుమార్.

నేరేడుచర్ల 12(నిజం చెపుతాం న్యూస్): రూరల్

దిర్శించర్ల గ్రామం లో కుక్కలు,కోతుల బెడదతో ప్రజలు అల్లడిపోతున్నా గ్రామ పంచాయతీ తరుపున ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అత్యవసరంగా చర్యలు చేపట్టాలని,లేని యెడల కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపడుతామని ఎంపీవో కి గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజుర్నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ దిర్శించర్ల మేజర్ గ్రామ పంచాయతీలో కోతులు, కుక్కలు, సంచారం అధికంగా ఉంది. దీంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కోతులు, కుక్కలు పట్టుకొని అడవుల్లో వదిలివేస్తున్నామని పంచాయతీ అధికారు లు చెప్తున్నమాటలు నీటి మూటలయ్యా యి. ప్రతిరోజు కుక్కలు, కోతుల దాడులతో ప్రజలు భయపడుతున్నారు. కోతులు, కుక్కలు గుంపులుగా తిరుగుతు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇళ్లల్లో కోతులు దూరి అదిలించిన వారిపై దాడిచేస్తున్నాయి. కుక్కలు కోతులు గ్రామపంచాయతీ కార్యాలయంలోనే యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. అధికారులు ఇప్పటికైనా కోతుల, కుక్కల బెడద తొలగించాలి అని కోరారు ఈ కార్యక్రమం లో కుర్రి.శ్రీను, బుర్రి.నర్సింహా, మాతంగి.వెంకటయ్య, నక్క శంభిరెడ్డి, కె.రాంబాబు, పి.వినోద్, కె.రమేష్, మల్లమ్మ, ఉష, లింగమ్మ, మరియు జీలకర రామస్వామి, కర్రీ సతీష్ రెడ్డి, షేక్ ఇంతియాజ్, నాగార్జున స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లేపల్లి ముసి నది వద్ద గణేష్ విగ్రహాల నిమగ్నానికి ఏర్పాట్లు చేపిస్తున్న మండల తసీల్దార్ సైదులు గౌడ్



నేరేడుచర్ల 12(నిజం చెపుతాం న్యూస్): రూరల్

నేరేడుచర్ల మున్సిపాలిటీ మండలంలోని వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలోని మున్సిపాలిటీలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసి వారం రోజులు పది రోజులు పూజలు పురస్కరించుకొని వినాయకుని మండపాల దగ్గర నుంచి గణేష్ నిమగ్నానికి చిల్లేపల్లి ముసి నది దగ్గరకి వచ్చి గణేష్ నిమగ్నాల నిమగ్నం చేయడం కోసం చిల్లేపల్లి ముసి నది వంతెన దగ్గర గణేష్ నిమజ్జాల కోసం మూసి నది పక్కన ఉన్న రోడ్డును మరమ్మతులు చేపిస్తున్న నేరేడుచర్ల మండల తాసిల్దార్ సైదులు గౌడ్ మూసీ నది వైపు గణేష్ నిమగ్నాల కోసం పలు సౌకర్యాలు ఏర్పాటు చేయుట జెసిబి సాయంతో రోడ్డు బాగు చేయించడం కంప చెట్లు తీపియ్యటం రాత్రిపూట లైటింగ్ పెట్టించటం గణేష్ నిమగ్నాల కోసం సపరేట్ టీం ఏర్పాటు చేసి పోలీస్ సిబ్బంది సహకారంతోటి గణేష్ నిమగ్నం కోసం ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సైదులు గౌడ్ నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కమిషనర్ బచ్చలకూరి ప్రకాష్ అశోక్ రెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవీంద్ర నాయక్ విద్యుత్ అధికారి పందిరి శ్రీనివాస్ ఎంపీడీవో రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో... అన్నదానం



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 12 నిజం చెపుతాం

జాజిరెడ్డిగూడెం,కొమ్మాల, సూర్యా నాయక్ తండాలో సుమారు 3000 మందికి రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, దేవాలయ డైరెక్టర్ జేరుపోతుల సోమయ్య, మాజీ ఎంపీటీసీ కుంభం మధు, నర్సింగ కృష్ణమూర్తి, మడ్డి రాజశేఖర్, కుంభం సత్తయ్య, వెంకటేశ్వర్లు,బింగి కృష్ణమూర్తి, రింగు నరహరి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రభుత్వ ఇంటి పట్టాల విక్రయాలు జోరుగా సాగుతోందా?

- **పట్టణం చుట్టు ప్రక్కల ప్రభుత్వ భూములకు బినామీ పట్టాలతో లక్షలు సంపాదించిన ఓ రెవెన్యూ అధికారి**
- **అనర్హులకు ఇచ్చిన పట్టాలను రద్దు చేసి అర్హులైన వారికి ఇవ్వాలని పలువురు డిమాండు**

ఆదోని సెప్టెంబర్ 12 (నిజంచెబుతాం) పట్టణం చుట్టుపక్కల ఉన్న కొన్ని విలువైన ప్రభుత్వ భూములను నిజమైన లబ్ధిదారులకు, ఇళ్లులేని నిరుపేద ప్రజలకు, ఇంటి నివేశన స్థలపట్టాలు మంజూరు చేయకుండా ఎక్కువశాతం బినామీలకు, అనర్హులకు, సానుభూతిపరులకు, చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి ఇంటి నివేశ స్థల పట్టాలను మంజూరు చేసినట్లు ప్రచారం జరుగుతోంది అసలైన లబ్ధిదారులు కొందరైతే అనర్హులే ఎక్కువగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది ఎందుకంటే పట్టాలు ఇచ్చి ఏళ్లు గడిచినా కొందరు ఎలాంటి ఇళ్లను నిర్మించకుండా లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నట్లు సమాచారం గత ప్రభుత్వంలో ఉన్న ఓ రెవెన్యూ అధికారి కనుసన్నల్లోనే జరిగినట్లు ఆదోని ప్రజలు కోడై కూస్తున్నారు అనర్హులకు ఇచ్చిన పట్టాలను గుర్తించి అధికారులు రద్దుచేసి ఇళ్లు లేని నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు దశాబ్దాలు గడిచిన ఆదోని పేద ప్రజలకు ఇల్లు కల మాత్రం నెరవేరడం లేదని ఆవేదన చెందుతున్నారు ఎందుకంటే అధికారంలో ఉన్న నాయకులు తమ వాటాల కోసం ఎక్కడో వందల ఎకరాల భూములు కొని అరకొర వసతులతో ఇళ్లు నిర్మాణాలు చేపట్టడం వాటిని మధ్యలో వదిలేయడం అవి కొన్నేళ్లకు నిరుపయోగంగా మారడం ఆదోనిలో పరిపాటిగా మారిందని అంటున్నారు, పేద ప్రజల ఇళ్లు మాత్రం దశాబ్దాలు గడిచినా ఉపయోగంలోకి మాత్రం రావడం లేదని ఆవేదన చెందుతున్నారు కోట్లాది రూపాయలు విలువైన స్థలాల్లో మాత్రం ఎక్కువశాతం అనర్హులకు, ఇళ్లు ఉన్నవారికి బినామీ పట్టాలను మంజూరు చేయడం వాటి ద్వారా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా జరిగిందని ప్రచారం జరుగుతోంది పట్టణం చుట్టూ ఉన్న సర్వే నెంబర్లలో 152,200,630ఏ 634బి 565,439,లో గత ప్రభుత్వం ఇచ్చిన బినామీ పట్టాలను నేడు ఒక్కో పట్టాను 4నుండి 5లక్షలకు అమ్ముతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది గత ప్రభుత్వంలో ఓ రెవెన్యూ అధికారి ప్రభుత్వపట్టాల దందా వ్యాపారంతో లక్షలు సంపాదించినట్లు ఆరోపణలు వచ్చాయి కొందరు నిజమైన లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలు ఉన్నాయో లేదోనని తహసీల్దార్ కార్యాలయం చుట్టు లబ్ధిదారులు తిరుగుతున్నారు అయితే సంబంధిత రెవెన్యూ అధికారులు మాత్రం ఫైళ్ళు లేవంటూ చేతులెత్తేస్తున్నారు గత ప్రభుత్వంలో ఉన్న రెవెన్యూ అధికారి ఇప్పటికి ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో అప్పగించక తన వ్యక్తిగత ఛాంబర్ కు వేసిన తాళాలు వేసినట్లుగానే ఉన్నాయి మరి గతంలో కొందరు సంబంధంలేని వ్యక్తులు ఆఫీసులో వెళ్లి ఫైళ్లను వెతికిన విషయం విదితమే దానిపై అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం తో అగదిలో ఫైళ్లు ఉన్నాయా లేదా అనేది తెలియాల్సిఉంది అయితే ప్రస్తుతం ఉన్న రెవెన్యూ అధికారులు అగదిని తీయడానికి ఎందుకు సాహసించడం లేదని ప్రజలు అంటున్నారు అదేమైనా ఆయన వ్యక్తిగత కార్యాలయమా?లేకప్రభుత్వ కార్యాలయమా?అంటూ ప్రశ్నిస్తున్నారు అధికారుల తీరుపై లబ్ధిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు అయితే నేడు ప్రభుత్వం మారడంతో బినామీ పట్టాదారుల్లో భయం నెలకొనడంతో ఒక్కసారిగా పట్టాదారులు ఎక్కువశాతం అమ్మకాలకు సిద్ధమయ్యారు నిబంధనలు ప్రకారం గడువులోగా ఇళ్లు నిర్మించుకోలేని వారి పట్టాలను అధికారులు రద్దుచేసి నిజమైన ఇళ్లు లేని అర్హత కలిగిన వారికి కేటాయించాలని డిమాండు చేస్తున్నారు

## కేంద్ర బృందానికి సిపిఎం నేతల వినతి



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)12- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలో వందలాది ఎకరాలు నీట మునిగి పంట నష్టం వాటిల్లిందని ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. గురువారం గుంటూరు జిల్లా పెదకాకాని మండలంలో కేంద్ర బృందం పరిశీలనకు వచ్చిన సందర్భంగా గుంటూరు ఛానల్ వద్ద వారికి వినతి పత్రం అందించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితో పాటు ఉన్నతాధికారులు పర్యటనలో పాల్గొన్నారు.


## ప్రభుత్వ ధనం దుర్వినియోగం, బిజెపి మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి

నిజం న్యూస్ సెప్టెంబర్ 12 (ఎర్రగొండపాలెం ప్రతినిధి )ప్రకాశం జిల్లా

పెద్ద దోర్నాల మండలం, పెద్ద బొమ్మలాపురం గ్రామంలో ప్రభుత్వ ధనాన్ని దారి మరలించారని పెద్దదోర్నాల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి స్థానిక శివసదనలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు, ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2018 నుండి 24 వరకు ప్రధానమంత్రి 14వ 15వ ఆర్థిక సంఘం నిధులను పెద్ద బొమ్మలాపురం గ్రామ పంచాయతీలో నాయకులు అధికారులు కుమ్మక్కై దోచుకు తిన్నారన్నారు, కోట్ల రూపాయల నిధులను దుర్వినియోగం చేశారని మీడియా సమావేశంలోఅన్నారు, తన దగ్గర తగిన ఆధారాలు ఉన్నాయని పత్రికా ముఖంగా తెలియజేశారు, పెద్ద బొమ్మలాపురం గ్రామంలో ఎన్ని బిల్డింగులు నిర్మించారు, ఎన్ని బోర్లు వేశారు, ఏ ఇంటింటి దగ్గర పైపులైన్లు కొళాయిలు బిగించారు, పంచాయతీ సెక్రెటరీ కానీ, ఎంపీడీవో గాని నిజం నిగ్గు తేల్చాలన్నారు, ఎంత ఖర్చు పెట్టి పెద్ద బొమ్మల పురం గ్రామం లో అభివృద్ధి పనులు చేశారో తెలియజేయాలన్నారు, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి ఓ ఎస్సీ వర్గానికి చెందిన దళితులకు సర్పంచ్ గా అవకాశం వస్తే తనకున్న ధనదాహంతో కోర్టుకు వెళ్లి ఎస్సీల సర్పంచి రిజర్వేషన్లు రద్దు చేయించిన ఘనత మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డికి దక్కుతుందన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇదేనా అంటూ ప్రశ్నించారు, తన సొంత వదినకు ఒంటరి మహిళ పెన్షన్ ఇప్పిస్తున్నారు, పేదలకు అందాల్సిన రాయితీలనుసంపన్నులకు కట్టబెడుతున్నారు, మాజీ మంత్రి అండదండలతో అక్రమాలకు తెర తీసి కోట్లు కూడా పెట్టుకున్నారన్నారు , సామాన్యుడు ఆర్థికంగా రాజకీయంగా ఎదగటం ఇష్టంలేని మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి మొదటినుండి వివక్ష చూపుతూ తన స్వార్థం కోసం స్వార్థ రాజకీయాలు చేశారన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూరవరం గండి వీరారెడ్డి, భాష, అంబటి అల్లురి రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నిత్య రక్తదాత... నీకు సలాం

- **యువకుడి వయస్సు 35 ఏళ్లు.. ఇప్పటివరకు 79 సార్లు రక్తదానం,7 సార్లు ప్లేట్లెట్స్ దానం**
- **రక్తదానం ప్రాణాల్ని కాపాడుతుంది.. రక్తదానంపై తగిన చైతన్యం పెంచుదాం..!**
- **డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవ పురస్కార అవార్డు గ్రహీత బత్తుల మధుసూదన్ పిలుపు**



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 12 నిజం చెపుతాం

ఆ యువకుడి వయస్సు 35 ఏళ్లు.. ఇప్పటి వరకు 79 సార్లు రక్తదానం చేసి ఆదర్శమూర్తి అయ్యాడు. అన్ని దానాలలో కెల్లా రక్తదానం మిన్న అని పెద్దలు ఊరికే అనలేదు. ఎందుకంటే.. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉన్నవాళ్లకు ఎవరైనా రక్తదానం చేస్తేనే ప్రాణాలు నిలబడతాయి. లేదంటే ప్రాణాలు పోవాల్సిందే. కేవలం రక్తం కోసం ఒక నిండుప్రాణాన్ని బలిగొనాల్సిందే. అందుకే.. అందరూ రక్తదానం చేయాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయినా కూడా కొందరు రక్తదానం చేయడానికి భయపడుతుంటారు.కానీ.. ఓ వ్యక్తి మాత్రం తన జీవితంలో ఇప్పటి వరకు 79 సార్లు రక్తదానం ఏడుసార్లు ప్లేట్లెట్స్ దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ఆయన పేరు బత్తుల మధుసూదన్ సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన మధుసూదన్ పుట్టుకతో వికలాంగుడు. శరీరానికే లోపం కానీ.. మనస్సుకు కాదు అని యుక్త వయస్సు(16వ ఏట ) నుంచే రక్తదానం చేయడం ప్రారంభించారు.

మధుసూదన్ తనకు16 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో తొలిసారి ఆయన రక్తదానం చేసింది. రక్తదానం చేశాక.. ఆయనకు ఒకరకమైన ఆనందం కలిగిందట. ప్రతి మనిషి తన జీవితంలో కనీసం 100 సార్లు అయినా రక్తదానం చేయొచ్చని చెప్పడం విని.. తను కూడా ఎలాగైనా 100 సార్లు రక్తదానం చేయాలని నిర్ణయించుకున్నారట.అలా.. ఇప్పటి వరకు యాక్సిడెంట్స్, క్యాన్సర్ ట్రీట్‌మెంట్, తలసీమియా పేషెంట్లకు 79 సార్లు రక్త దానం చేసి సరికొత్త రికార్డు నెలకొల్పి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఆయన చేసిన సేవలకు గాను 2022 సంవత్సరంలో మాతృదేవోభవ... పితృదేవోభవ ఫౌండేషన్ తరపునా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న పురస్కార్ అవార్డు అందించి ఘనంగా సత్కరించారు. ఏది ఏమైనా ప్రస్తుత సమాజంలో పేద ప్రజల కోసం తాను చేస్తున్న సేవకు... ప్రజలంతా హాట్సాఫ్ చెప్పవలసింది సుమ...

## అంతరాష్ట్ర రహదారి పైన గుంతలు నిరంతరం ట్రాఫిక్

**అధికారులు చూసీచూన్నట్లుగా వ్యవహరిస్తున్న వైనం**





పార్వతీపురం సెప్టెంబరు 12(నిజం చెపుతాం ప్రతినిధి) : గుమడ గ్రామం వద్ద అంతరాష్ట్ర రహదారి పైన భారీ లారీ గోతులో దిగిపోవడంతో రెండున్నర గంటలకు పైగా ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది. ట్రాఫిక్ లో 108 అంబులెన్స్ వాహనం చిక్కుకోవడం వలన ఎమర్జెన్సీ కేసు ను పేషెంట్ ను మోసుకొని ఆటో మీద జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. మూడు రాష్ట్రాలకు వెళ్లే వాహనదారులకు భరోసా లేదా ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి చూడాలని ప్రజలు కోరుతున్నారు. పోలీస్ సిబ్బంది జెసిపి సహాయం తో గొత్తు లో దిగిపోయిన లారీని తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేసిన వైనం ట్రాఫిక్ ను క్లియర్ చేసేందుకు సుమారు రెండు గంటల కాలం అయ్యింది. గత మూడున్నర సంవత్సరాలుగా పార్వతీపురం నుండి కోనేరు మీదుగా మూడు రాష్ట్రాలకెళ్లే రహదారి మార్గంలో ఇదే పరిస్థితి నెలకొంది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తామంటూ బటన్ మీద బటన్ పథకాలకి నొక్కారు తప్ప రహదారి కి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

### కూటమి ప్రభుత్వం లో కూడా మరమ్మతులు జరిగేలా లేదా???

కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చి వందరోజులు అయినప్పటికీ గోతులు కప్పడంలో నిధులు విడుదలకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా అన్యాయం అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు ప్రతిపాదనలు పెట్టడమే తప్ప నిధులు మంజూరు అయ్యే అవకాశాలు లేవంటూ వాహనదారుల ప్రాణాలకు రక్షణ లేదా. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## యుద్ధప్రాతిపదికన చత్ర పల్లి బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలి



- **విషాదం నుండి తెరుకోలేని చట్ట పల్లి**
- **గాయపడిన వారికి లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి**

నిజం న్యూస్ అల్లూరి జిల్లా (సెప్టెంబర్ 12)

పూర్తిగా ఇల్లు ధ్వంసం అయిన వారికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి.

లిచట్టపల్లి గ్రామానికి క్లోరినేషన్ చేయాలి.

ప్రకటనలకే పరిమితం అయిన ప్రభుత్వ హామీ

లిసి.పి.ఎం పార్టీ జిల్లా ప్రతినిధి బృందం వద్ద కన్నీరు పెట్టుకున్న బాధితులు. చట్ట పల్లి గ్రామానికి సంబాయించిన విషాద సంఘటన బాధితులకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఆదుకోవాలని బాధితులు సి.పి.ఎం పార్టీ జిల్లా ప్రతినిధి బృందం నికి విజ్ఞప్తి చేశారు.

నేడు సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.చిన్నయ్య పడల్, జి. కె వీధి,చింతపల్లి పార్టీ మండల కార్యదర్శి అపరంగి బుజ్జి బాబు, ధనుంజయ్,నాయకులు గడుతురి సత్యనారాయణ, బాలయ్య తో కూడిన పార్టీ జిల్లా ప్రతినిధి బృందం చాట్టపల్లి గ్రామానికి సందర్శించారు. రహదారి మరమ్మత్తు కావడం తో బైక్ మీద ప్రతినిధి బృందం ప్రయాణం చేసింది. ముందుగా చట్టపల్లీ గ్రామానికి వెళ్లిన బృందానికి బాధితులు అర్తనదలతో తమ గోడును వెళ్ళబుచ్చారు. అర్థ రాత్రి జరిగిన ఘటన కావడం తో గంట వ్యవధిలో 3 సార్లు కొండ చరియలు విరిగిపడి గ్రామానికి వరద రావడం తో తెరుకోలేక పోయామని తెలిపారు. ఈ విచారణ కర ఘటనలో కొర్ర కుమారి మృతి చెందారని ,అదే కుటుంబానికి చెందిన మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయని గ్రామస్తులు వివరించారు. అధికార్లకు తెలియ జేసిన సకలం లో స్పందించలేదని, ఎక్కడో నుండి ప్రకటన చేస్తున్నారే తప్ప స్పష్టమైన ఆదేశాలు , ప్రకటనలు చేయడం లేదని బాధితులు వాపోతున్నారు. గ్రామాల్లో కూరుకుపోయిన మట్టిలో కింద్ర మేకలు, కోళ్లు,పశువులు కుళ్ళిపోతున్న వాటిని తొలగించడానికి అధికార యంత్రాంగం కృషి చేయడం లేదని,బృందం ఎదుగానే జె .సి.బి బృందానికి,పంచాయితీ కార్యదర్శి కి, సి.పి.ఎం పార్టీ జిల్లా బృందం నివలదీయడం తో వెళ్ళిపోతున్న జె.సి.పి నీ మళ్ళీ తిరిగి గ్రామానికి తెచ్చి గ్రామంలో మట్టిని తొలగిస్తామని పంచాయితీ కార్యదర్శి బృందానికి హామీ ఇచ్చారు. గ్రామాల్లో ప్రతి మూలల్లో ను సి.పి.ఎం పార్టీ జిల్లా కమిటీ బృందం పర్యటననిర్వహించింది.

### పునర్వశ కేంద్రాన్ని పరిశీలించిన సిపిఎం జిల్లా బృందం

సపర్ల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, రైతు భరోసా కేంద్రం లో ఏర్పాటు చేసిన తుపాన్ పునార్వస కేంద్రానికి సి పి.ఎం పార్టీ జిల్లా కమిటీ ప్రతినిధి బృందం పరిశీలించింది.బాధితులను నుండి వివరాలు సేకరణ చేశారు.కట్టుబట్టలతో రోడ్ మీద పడ్డామని ప్రభుత్వ అధికార్లు ప్రకటన చేస్తున్నారే తప్ప మాకు స్పష్టత హామీ ఇవ్వడం లేదని, భరోసా కల్పించడం లేదని బాధితులు తెలిపారు. వర్షం తగ్గుముఖం పట్టింది కావున గ్రామానికి వెళ్లి ఇల్లు శుభ్రం చేసుకొని రోజు వారి పని చేయకపోతే బతుకు జరగదని అన్నారు.

దాతలు సహాయం బాధితులకు అధించిన సి.పి.ఎం పార్టీ జిల్లా ప్రతినిధి బృందం ద్వారా నిత్యావసరాలు పంపిణీ

జి కె వీధి పంచాయతీ కుంకంపుడి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల టీచర్లు గిరిజన సంఘం కార్యకర్తలు పరమేష్ ఆధ్వర్యంలో సేకరించిన నిత్యవసర సరుకులను గ్రామాల్లో ఉన్న బాధితులకు ప్రజలు మానవతా దృక్పథంతో 10 బిందెలు,20,తపెలాలు,100 కేజీ బియ్యం, 15 చీరలు,20 రగ్గులు, మగలకు 10జత బట్టలు తో పాటు మరో 3 వేల రూపాయలను బాధితులకు సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస అందజేశారు

### యుద్ధ ప్రాతిపదికన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి.

ఛట్టపల్లి గ్రామానికి సందర్శించిన సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస మాట్లాడుతూ తుపాన్ బాధితులకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మృతి చెందిన కొర్ర లక్ష్మి కి మాత్రమే 5 లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించారని, మిగిలిన బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తామని, ఆదుకుంటాం అంటున్నారే గానీ ప్రభుత్వం నుండి ఎటువంటి చర్యలు నేటికీ లేదని అన్నారు.గాయపడిన వారికి 1లక్ష రూపాయలు,ఇల్లు కొల్పిన వారికి 10లక్షలు రూపాయలు మంజూరు చేయాలనీ, గ్రామానికి మోడల్ కొలనీ ని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని అన్నారు.తుపాన్ తీవ్రతరం కావడంతో కొండ వాలు గ్రామమైన చత్ర పల్లి లో కొండ చరియ విరిగిపడి తీవ్ర విషాదం నిప్పిందని అన్నారు. ఈ ఘటనలో కొర్ర కుమారి అనే మహిళ మృతి చెందడం విచారకరమని తెలిపారు. మృతీ చెందిన మహిళా కుటుంబానికి 25లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించాలనీ,తుపాన్ ప్రభావం వల్ల ద్వసమైన సీలేరు రహదారి మరమ్మతు కు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, మారుమూల గ్రామాల్లోని కుడా రహదరి అనుసంధాన ప్రక్రియ మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. కనీసం బాధితులకు మెరుగైన చికిత్స అందించడానికి కుడ ఆటంకంగా ఉందని, మైదాన ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయ కార్యక్రమాలు చెప్పట్టే ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో మాత్రం చొరవ తక్కువగా ఉందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాకూరు బుజ్జిబాబు, గిరిజన సంఘం నాయకులు బాబురావు ,మరియు బాధితులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో అపరంజి బుజ్జి బాబు

పార్టీ మండల కార్యదర్శిగాలి కొండ ఎంపీటీసీ.

## అడవి పంది దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు



నిజం న్యూస్ సెప్టెంబర్ 12 (ఎర్రగొండపాలెం ప్రతినిధి )ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం, కొత్తూరు గ్రామంలో పశు గ్రాసం సేకరించినందుకు అటవీ ప్రాంతానికి వెళ్లిన ఏరువ జయరామిరెడ్డిపై పిల్లలతో కూడిన అడవి పంది దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది, గాయపడిన ఏరువ జయరామిరెడ్డిని పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు ప్రభుత్వ వైద్యులు, మెర్సీ ప్రియాంక, పెద్ద దోర్నాల వైద్యశాలలో ప్రథమ చికిత్స అందించారు, దాడిలో గాయపడిన వ్యక్తికి అందించాల్సిన వ్యాక్సిన్ పెద్ద దోర్నాల వైద్యశాలలో అందుబాటులో లేకపోవడంతో అడవి పంది దాడిలో తీవ్ర గాయాలు అయిన జయరామిరెడ్డిని మెరుగైన చికిత్స కోసం మార్కాపురం ఏరియా వైద్యశాలకు తరలించారు,

## ఎస్. వి. ఎం. ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా వ్యవసాయ పనిముట్లు, పంపిణీ



నిజం చెపుతాం ప్రతినిధి, గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా ( సెప్టెంబర్ 12 ) అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, జి కే వీధి మండలాలకు సంబంధించిన ఎస్. వి. ఎం. ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా వ్యవసాయ పనిముట్లు, టిలర్స్, ఆర్గనిక్ ఏరువులు, టార్పిలిన్స్, ఇంజిన్ మోటార్స్, అగర్ ఉడ్ మొక్కలు, రైన్ కోట్స్, రైతు బూట్లు, మూళ్ళ ఫెన్సింగ్, మెస్ కంచెలు చింతపల్లి గూడెం మండలకు సబ్సిడి ద్వారా గూడెం మండలం దామనపల్లి పంచాయతీ, సంకడా పంచాయతీ, లాకావరాపుపేట, మొండిగడ్డ, జర్రెల, చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ గంజిడ్డ, వంగడ్డ కొత్తూరు, పెల్లిమామిడి, గొందిపకలు, లమ్మసింగి, బౌడా, కొత్తపాలెం, కుడుముచారి తమ్మింగుల పంచాయతీ గ్రామాల్లో ఇవ్వడం జరుగును (ఎమ్. బి.ఎ) మండల్ బిజినెస్ అసోసియేట్ శ్రీ : బాకూరు పాండు రాజు తెలిపారు. ప్రతి ఒక్క రైతు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకొవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలొ రెండు మండల సంబందించిన జి. బి. ఎ. లు లకే సింహాచలం, సాగిన నాగ ప్రసాద్, జర్త బాబురావు, వంతల చైతన్య,గబులంగి విష్ణు మూర్తి, ఉగ్రంగి మురళి కృష్ణ, దుచ్చరి కోటి బాబు, గబులంగి సత్యనారాయణ, బురిడీ మల్లీశ్వర్ రావు, గబులంగి నగేష్,వరకోటి రాజేష్ బాబు, రమణ, పాల్గున్నారు.

## అధికారులు మా ప్రాంతాన్ని పట్టించుకోండి....



నిజం చెపుతాం ప్రతినిధి గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్12).

సీలేరు: జీకే వీధి మండలం. తుఫాను పోయి నాలుగు రోజులైనా ఈ ప్రాంతాన్ని పట్టించుకునే అధికారులు లేరా అని అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కారే శ్రీనివాస్ అన్నారు. మూడు రోజులు క్రితం వచ్చిన భారీ తుపాను కారణంగా ఏజెన్సీ ప్రాంతం అంతా అతలాకుతలమై రహదారి సౌకర్యం లేక ప్రజలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే అధికారులే కనబడడం లేదని అన్నారు అంతర్రాష్ట్ర రహదారి తుఫాను కారణంగా పూర్తిగా ధ్వంసమైంది. ఇప్పటివరకు ఏ అధికారి కూడా దగ్గరుండి పని చేయించే ధాఖలా కనబడటం లేదు. ఎన్నోసార్లు పత్రికా ముఖంగా ఈ ప్రాంతాన్ని ఈ అంతర్రాష్ట్ర రహదారిని పట్టించుకోమని మొరపెట్టుకున్న ఎవరు వినలేదు దానికి ఫలితమే ఈరోజు జరిగిన ఈ పరిస్థితి చాలా గ్రామాలు మారుమూల ప్రాంతంలో రహదారి సౌకర్యం కోల్పోయి కరెంటు లేక మంచినీళ్లు లేక సరైన వసతులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇదే నష్టం మైదాన ప్రాంతంలో జరిగితే వెంట వెంటనే. ఎన్ .డి .ఆర్ .ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు వివిధ రకరకాల స్వచ్ఛంద సంస్థలు వచ్చి ఆదుకునేవారు వారందరికీ ఈ ప్రాంతం ఈ ప్రాంత మనుషుల బాధలు కనిపించడం లేదా అని అన్నారు. మమ్మల్ని మీతోటి మనుషులుగా గుర్తించమని అభ్యర్థిస్తున్నాము. ఇప్పటికైనా జిల్లా అధికారులు తక్షణమే స్పందించి అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అధికారుల వైఖరి ఇదే విధంగా కొనసాగితే అధికారులు నిర్లక్ష్య వైఖరిపై జాతీయ మానవహక్కుల కమీషన్ కు ఫిర్యాదు చేయవలసి ఉంటుందని హెచ్చరించారు.

## శ్రీ మోదమాంబ హై స్కూల్ విద్యార్థులకు రూ.1 లక్ష విరాళం...



విద్యార్థులు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ కు లక్ష రూ" అందజేశారు..

నిజం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు (సెప్టెంబర్ 12): స్థానిక శ్రీ మోదమాంబ హై స్కూల్ విద్యార్థులు ముఖ్యమంత్రి సహాయ నిధికి రు.1 లక్ష 5 రూపాయల విరాళాన్ని గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ను కలిసి విద్యార్థులు సేకరించిన లక్ష రూపాయల నగదును జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు....

## రైతులతో సంఘాలు ఏర్పాటు చేయండి..




జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్...

నిజం న్యూస్ అల్లూరి జిల్లా( సెప్టెంబర్ 12)పాడేరు జిల్లా రైతులతో స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నాబార్డు ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తి దారులు గ్రూపులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన సమాశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో రైతు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేత మవ్వాలని చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల సమస్యలను పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ




ప్రత్యేక అధికారులు పాఠశాలలను సందర్శించాలి

పార్వతీపురం, సెప్టెంబరు 12(నిజం చెపుతాం ప్రతినిధి) : పాఠశాల ప్రత్యేక అధికారులు పాఠశాలను విధిగా సందర్శించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి "మై స్కూల్ మై ప్రైడ్" కార్యక్రమంపై పాఠశాల ప్రత్యేక అధికారులు, ఎం పి డి ఒ, ఎం ఇ ఒ, ఇతర అదికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలనుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రత్యేక అధికారులు వారంలో కనీసం రెండు రోజులు పాఠశాలలను సందర్శించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి సక్రమగా హాజరు, చక్కని నాణ్యమైన విద్యాబోధన, మంచి మార్కులు సాధన లక్ష్యాలుగా పనిచేయాలన్నారు. ఇటీవల జరిగిన సమ్మెటివ్ పరీక్షలను ఆధారంగా చేసుకొని విద్యార్థులు ఏ అంశంలో వెనుకబడి ఉన్నారో పరిశీలించాలని, అందులో వారు మెరుగైన ఫలితాలు సాధించుటకు అవసరమగు అన్ని సూచనలు, సలహాలు ఇవ్వాలని పేర్కొన్నారు. పాఠశాల సందర్శనలో విద్యాబోధన, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయులు పుస్తకాల తనిఖీ, పాఠశాల పరిసరాలు, మా బడి మా తోట వంటి కార్యక్రమాలను తనిఖీ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా తొమ్మిది, పదవ తరగతి విద్యార్థుల్లో వివిధ సబ్జెక్టుల్లో వారి అవగాహన స్థాయిని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఒక విద్యార్థి ఎందుకు వెనుకబడి ఉన్నాడో కారణాలు స్పష్టంగా గుర్తించాలని తద్వారా ఆ విద్యార్థి సామర్థ్యాన్ని మెరుగుపరిచి ఆ అంశంలో నిపుణుడు అయ్యే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థులు – ఉపాధ్యాయుల మధ్య మంచి సంబంధాలు ఏర్పాటు చేయాలని తద్వారా విద్యార్థులు వారి సందేహాలను వెంటనే పరిష్కరించుకోగలరని చెప్పారు. ప్రతి సబ్జెక్టు కు ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలుతీసుకోవాలని, షెడ్యూలు ప్రకారం సిలబస్ పూర్తిచేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థి మంచి విద్యా ప్రమాణాలు కలిగిఉండే విధంగా విద్యనందించాలని తెలిపారు. విద్యార్థి పాఠశాలకు గైరుహాజరైతే వారి తల్లిదండ్రులతో మాట్లాడాలని, బడిమానివేసిన విద్యార్థులను బడికి తీసుకురావాలని తెలిపారు. సెల్ ఫోన్లు, బయటి ఆహారం(జంక్ ఫుడ్) పాఠశాలలకు తీసుకురాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలోనే పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిందని అదే స్థానాన్ని నిలుపుటకు ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని ఆయన అన్నారు. ఇంగ్లీషు మీడియం విద్యార్థులు ఇంగ్లీషు బాష పరీక్షలు వ్రాయలేకపోతున్నందున వారు తెలుగులో పరీక్షలు వ్రాయవచ్చునని, ఇంగ్లీషు మీడియం విద్యార్థులకు బాషలో ప్రావీణ్యత పెంపొందించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్ర రావు, డి ఆర్ డి ఎ పిడి వై. సత్యంనాయుడు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, మండల అభివృద్ధి అధికారులు, మండల విద్యాశాఖాధికారులు, ఇతర అధికారులు హాజరైనారు.

## విద్యారంగ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



సానుకూలంగా స్పందించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

పార్వతీపురం సెప్టెంబరు 12(నిజం చెపుతాం ప్రతినిధి) : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి విద్యారంగ సమస్యలను, పాఠ శాలల పరిస్థితిని వాటి అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను మంత్రి దృష్టి కి తీసుకువెళ్లినట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. సవర భాష ప్రాంతాల్లో తెలుగు కూడా బోధించేందుకు ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. పురపాలక పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు, అలాగే గెస్ట్ లెక్చరర్ గా వచ్చి బోధించినప్పుడు టెట్ మినహాయింపు ఇవ్వాలని మంత్రిని కోరారు.సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. వరద ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యేను మంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి బాధితుల కు ధైర్యం చెప్పి ప్రభుత్వం అండగా ఉందన్న నమ్మకాన్ని కలిగించినందుకు మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యేని అభినందించారు.

## జిల్లాలో నేత్రదాన పక్షోత్సవాలు ముగింపు




పార్వతీపురం సెప్టెంబరు 12(నిజం చెపుతాం ప్రతినిధి) మరణానంతర నేత్రాలను దానం చేయడానికి అంగీకరించే ప్రక్రియలో దేశవ్యాప్తంగా పదిహేను రోజులు పాటు నిర్వహించే నేత్రదాన పక్షోత్స్వాలుభాగంగా జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నేత్రదానం పై అవగాహన సదస్సులను మరియు ర్యాలీలు నిర్వహించి 250 మందిని చైతన్య పరచి 185 మందిచే నేత్రదానముకు అంగీకరింపచేసి పత్రాలను జిల్లా అందత్వ నివారణ సంస్థ కు అందచేశారు. వీరందరి పత్రాలు నేత్ర నిధి లో రిజిస్ట్రేషన్ చేసి వారికి అభినందన సర్టిఫికేట్ లను అందచేశారు. ఈ పక్షోత్సవాలలో భాగంగా జియ్యమ్మవలస మండలం పెద్ద బుడ్డిడి గ్రామమునకు చెందిన కల్లివిల్లి కూర్మయ్య వయస్సు 96 2016 లో అతను నేత్రదానానికి అంగీకరించి వున్నందున అతను వృద్ధాప్య రీత్యా చనిపోయినందున అతను కుమార్తెలు తండ్రి నేత్ర దానం చేసిన విషయం గ్రహించి శ్రీకాకుళం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ కి జిల్లా అందత్వ నివారణ సంస్థ ద్వారా తెలియపరచి విశాఖ ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ద్వారా నేత్రదానం కొరకు అతని కార్నియాలను సేకరించిన పిమ్మట ఇద్దరు అంధులకు అమర్చి కంటి చూపును కల్గించే అవకాశం అతను దానం చేసిన నేత్రాలు ద్వారా పొందినట్లు జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు.నగేష్ రెడ్డి తెలిపారు.ఇలానే ప్రజలలో అవగాహన కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహి స్తున్నందున ప్రజలది గ్రహించి నేత్రదానం కు ముందుకు వచ్చి మరణానంతర నేత్రాలను దానం చేసి అంధులకు కంటిచూపు నిచ్చే బృహత్తర కార్యక్రమానికి ముందుకు రావాలని జిల్లా అందత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ అధికారి డా సుకుమార్ బాబు కోరారు. ఈ నేత్రదాన అవగాహన చైతన్య కార్యక్రమాలు జరపడానికి జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వైద్య అధికారులు మరియు నేత్ర వైద్య సహాయకులు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఉన్న ఆధార్ నమోదు సెంటర్ లో నిలువు దోపిడి




ఆదోని సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం) బిఎస్ఎన్ఎల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రంలో సామాన్య ప్రజల నుండి విచ్చలవిడిగా అధిక వసూళ్లు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు కొత్త ఆధార్ కార్డు దిగుటకొరకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఆధార్ ప్రధాన కార్యాలయం తెలిపినప్పటికి యతెచ్చగా వసూళ్ళు చేస్తున్నారని ప్రజలు అంటున్నారు అలాగే మొదటిసారి బయోమెట్రిక్ కొరకు 5నుండి 7 సంవత్సరాల పిల్లలకు అలాగే 15 నుండి 17 సంవత్సరాల పిల్లల వరకు ఉచితంగా చేయాల్సి ఉంటుంది కానీ బయోమెట్రిక్ కు సైతం 100 రూపాయలు వసూలుచేస్తున్నారని ప్రజలు అంటున్నారు ఆధార్ కార్డులో ఏమైనా తప్పులు ఉంటే

50 రూపాయలు రుసుము ఆధార్ కొరకు చెల్లించాలని ఆధార్ ప్రధాన కార్యాలయం తెలిపినా సరైన సమాచారం ఇవ్వకుండా ఆధార్ కార్డు సైతం ప్రింట్ ఇస్తామంటూ ఒక్కొక్కరి నుండి 150 రూపాయలు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు


## ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ పై మండల స్థాయి సమావేశం



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)12- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు,సార్వత్రిక విద్యాపీఠం ద్వారా బడి బయట ఉన్న 14 సంవత్సరాలు దాటిన వారికి దూరవిద్య ద్వారా 10వ తరగతి, 15 సంవత్సరాల నిండిన వారికి ఇంటర్మీడియట్ చదువుకుని అవకాశ ఉన్నట్లు పొన్నూరు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక విద్యావనరుల కేంద్రంలో జరిగిన మండల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 15వ తేదీ లోపు అడ్మిషన్స్ చేసుకోవాలని తెలిపారు. సెలవు రోజులలో కూడా పొన్నూరులోని ఏపీ హైస్కూల్ నందు ముఖాముఖి తరగతుల నిర్వహించబడునని మధ్యలో బడి మాని వేసిన విద్యార్థులు, పదవ తరగతి తర్వాత చదువు కొనే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో మండల ఏఐ కోఆర్డినేటర్ వై.సాయి, ఏపీ హై స్కూల్ ప్రిన్సిపల్ అనిల్, పలువురు పాల్గొన్నారు.

## కంపోస్ట్ యార్డ్ వద్ద రోడ్డుపై ఉన్న వ్యర్థాలు తొలగింపు..

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)12- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణ శివారు కంపోస్ట్ యార్డ్ వద్ద చందోలు రోడ్డు మార్జిన్లో ఉన్న చెత్త వ్యర్థాలను మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదేశాల మేరకు తొలగింపు కార్యక్రమాన్ని సిబ్బంది ప్రారంభించారు. ప్రజా రవాణాకు ఇబ్బందిగా ఉన్న వ్యర్థాలను తొలగించి కంపోస్ట్ యార్డులో వేస్తున్నట్లు కమిషనర్ రమేష్ బాబు మీడియాకు తెలిపారు. సచివాలయ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి వ్యర్థాలను రోడ్లపై వేస్తే భారీ జరిమానా




### కమిషనర్ రమేష్ బాబు

నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)12- సెప్టెంబర్ గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణం లోని 15వ వార్డులో గురువారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పర్యటించారు. వార్డులో రోడ్ల వెంబడి చెత్త వ్యర్థాలను చూసి ఆయన సిబ్బందిపై మండిపడ్డారు. చెత్త వ్యర్థాలను ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది తొలగించి ప్రజలకు అవగాహన కల్పించాలనీ సూచించారు. చెత్త వ్యర్థాలు మురుగు కాలువల్లో రోడ్లపై వేస్తే భారీ జరిమానా విధిస్తామని గృహ యజమానులను హెచ్చరించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## చిన్నపిల్లల ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్




నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (నిజం న్యూస్ ) జిల్లా కేంద్రంలోని చిన్నపిల్లల ఆసుపత్రిని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో విధులు నిర్వహించే డాక్టర్ లేకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో హాజరై వైద్య సేవలందించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణ అపరిశుభ్రంగా ఉండడం చూసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. శానిటేషన్ సిబ్బంది ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చిన్నపిల్లలకు వైద్యం అందించే ఆసుపత్రిని తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్టెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## కుషాయిగూడలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

### - ముఖ్య అతిథి కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12, ( నిజం న్యూస్)భారతీయ జనతా పార్టీ ఉప్పల్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమం కుషాయిగూడలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ,మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ సభ్యత్వ నమోదు స్వీకరించారు ఉప్పల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు చాలా ఉధృతంగా కొనసాగుతుందని మల్కాజ్గిరి పార్లమెంటులో సభ్యత్వ నమోదు పెద్దఎత్తున చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవసాని బాలచందర్, గోపాల్ గౌడ్, హబ్సిగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్ ,బానోతు రమేష్ నాయక్ ,మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లతా వెంకటరెడ్డి ,సాదినేని గీత, కొండేరు స్రవంతి ,సభ్యత్వాలు నమోదు చేసుకున్నారు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్ వినాయక నిమజ్జనం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 ( నిజం న్యూస్) వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణనాధుని ఐదు రోజులు పూజలు నిర్వహించడం జరిగింది, ఈ పూజలలో పలు పార్టీల రాజకీయ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్ లు వైస్ ప్రెసిడెంట్ ఉద్యమకారులు మహిళ నాయకులు పుర ప్రముఖులు భక్తులు పూజలలో పాల్గొనడం జరిగింది,గురువారం ఉదయం వినాయకుని పూజ అనంతరం ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులందరూ కలిసి బీబీనగర్ చెరువు నందు నిమజ్జనం చేయడం జరిగింది,

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై అరికెపూడి గాంధీ అనుచరుల దాడి టిఆర్ఎస్ నాయకుల నిరసన






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12, ( నిజం న్యూస్) బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కాంగ్రెస్ అనుచరులను అరెస్టు చేసేదాకా ఇక్కడ నుంచి వెళ్ళేది లేదని సీపీ కార్యాలయంలో భీష్మించుకొని కూర్చున్న మాజీ మంత్రులు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, సబితా ఇంద్ర రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇతర ఎమ్మెల్యేలు, మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీలు బిఆర్ఎస్ నాయకులుదగ్గరుండి దాడిని ప్రోత్సహించిన సీఐ , ఏసీపీ లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు.సైబరాబాద్ సీపీ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న లిమాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు , మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులను బలవంతంగా అక్రమ అరెస్టు చేసిన పోలీసులు..

## ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ధాన్యం అందేల చూడాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 12 గురువారం కలక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ అధికారులతో బియ్యం అప్పగింత పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు ఏ రైస్ మిల్లు ఎంత ధాన్యం అప్పగించింది ఇంకా ఇవ్వాల్సిన ధాన్యం ఎంత అనే దానిపై మిల్లువారిగా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికీ జిల్లా నుండి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సివిల్ సప్లై శాఖకు ఇవ్వాల్సిన ధాన్యం చాలా పెండింగ్ ఉందని అందువల్ల వచ్చే 20 రోజులు రోజుకు 40 ఏ.సి.కే ల చొప్పున బియ్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డి.టి. లను ఆదేశించారు. ఇందులో ఉప్పుడు బియ్యం రోజుకు 15 ఏ.సి. కె లు ఇచ్చేవిధంగా సివిల్ సప్లై అధికారి, డి.యం సివిల్ సప్లై బాధ్యతలు తీసుకోవాలని, మిగిలిన 25 ఏ.సి.కే ల మూడి బియ్యం బాధ్యతలను ముగ్గురు డి.టి లకు అప్పగించారు. బియ్యం బాగా ఇచ్చే మిల్లులకు ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతుందని, ఇవ్వని రైస్ మిల్లులు బ్లాక్ లిస్టులో ఉంచడం జరుగుతుందన్నారు. సెలవుతో సంబంధం లేకుండా ప్రతి రోజూ 40 ఏ.సి. కె ల ధాన్యం ఎఫ్.సి.ఐ కి వెళ్ళేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. షేక్ ఇర్ఫాన్, డి.టి.లు, తహసిల్దార్ మదన్ మోహన్ పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ భవన సముదాయాన్ని సందర్శించి పరిశీలించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 12 వనపర్తి పాత మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ భవన సముదాయాన్ని గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు సందర్శించి పరిశీలించారు.కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ భవన సముదాయం నిరుపయోగంగా ఉందని ఉపయోగంలోకి తీసుకురావాలని మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ను ఆయన ఆదేశించారు.విద్యాలయాలకు సంబంధించి సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతూ లక్షల రూపాయల అద్దె చెల్లిస్తున్నామని అలాంటి అవకాశాన్ని కూడా మార్కెట్ యార్డ్ సద్వినియోగపర్చుకొనె సూచించారు.వీలైనంత త్వరగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను టౌన్ హాల్ను వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కౌన్సిలర్లు నక్క రాములు శరవంద మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు సురేష్ లతీఫ్, నాయకులు సత్యశీల రెడ్డి శ్రీహరి రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 12 రేవల్లి మండలం కేశంపేట గ్రామానికి చెందిన అనంతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.సందర్భంగా అనంతమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్వతాలు, సత్యశీలారెడ్డి, సురేష్ గౌడ్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజాభిప్రాయ సేకరణకు గడువు పెంచాలి

### - మహమ్మద్ బషీరుద్దీన్ హైదరాబాద్ చైర్మన్ సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్




షేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పేట్ ప్రేమ్ నగర్ సెప్టెంబర్ 12 బుధవారం ( నిజం చెపుతాం న్యూస్ )నగర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో క్యూఆర్ కోడ్ స్కానర్ లను ప్రజలకు అందజేసి అవగాహన కల్పించారు చైర్మన్ మొహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి వక్ఫ చట్ట సవరణ బిల్లును 2024 లో తీసుకో వచ్చింది ఇది పూర్తి ముస్లింలకు విరుద్ధమైన బిల్లు జాక్ పార్లమెంటరీ కమిటీ ఈ బిల్లును పార్లమెంట్ పంపడం జరిగింది ఈ జాబ్ పార్లమెంటరీ కమిటీ వక్ఫ చట్టా సవరణ బిల్లుని అమలు చేయాలా చేయొద్దా అని ప్రజా అభిప్రాయాన్ని సేకరణ కోసం ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తుంది ఇటు రాష్ట్రంలో దేశంలో ముస్లిం జనాభా గణనీయంగా 10% శాతం ఉంది ముస్లింలకు సరైన అవగాహన లేక ఈ యొక్క వక్ఫ సవరణ బిల్లు గురించి తెలియక చాలామందిలో నిరక్షరాస్యత ఉండటం వల్ల మరియు చాలామంది పేదరికంలో ఉండడం వల్ల వారి వద్ద స్మార్ట్ ఫోన్లు లేకపోవడం తో ఈ యొక్క ప్రజా అభిప్రాయసేకరణ ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తున్న చాలామందికి తెలియదు అలాంటప్పుడు జాక్ పార్లమెంటరీ కమిటీ సెప్టెంబర్ 13 వరకే ఈ సేకరణకు గడువు విధించింది ఇలాగైతే భారతదేశంలో పది శాతం ఉన్న ముస్లింలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు ఏది ఏమైనా జాక్ పార్లమెంటరీ కమిటీ ఈ గడువును పెంచాలని మరియు ఇంకోసారి మీ దృష్టికి తీసుకు వస్తున్న విషయం ఏంటంటే ఈ వక్ఫ భూములు మా పూర్వీకులకు గిఫ్ట్ గా ఇచ్చినవి ముస్లింలకే పరిమితం,కానీ బిజెపి ప్రభుత్వం ఎలాగైనా ముస్లింల నుంచి ఈ భూమిని లాక్కోవాలని ప్రయత్నిస్తుంది అలాగే షేక్ కాజా పాషా మాట్లాడుతూ బొంద గడ్డ పైన కూడా జీఎస్టీ విధించాలనే ఆలోచనలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉందని రోజురోజుకు ముస్లింలపై అత్యాచారాలు అఘైత్యాలు పెరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ ఉద్దీన్, మహమ్మద్ హుస్సేన్, మహమ్మద్ సోహెల్, మహమ్మద్ అజీమ్, బి. గోపాల్ నాయక్,మొహమ్మద్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు

## 0ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డీ



మహేశ్వరం, సెప్టెంబర్ 12 నిజం, న్యూస్ ప్రతినిధి: తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వినాయక మండపం దగ్గర కౌన్సిలర్ జాపాల భావన సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన జట్లకు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన వారికి 3000 రూపాయలు, రెండవ బహుమతి కి 2500 రూపాయలు, మూడవ బహుమతికి 2000 రూపాయల చొప్పున ప్రోత్సాహక బహుమతులను నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, బిజెపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్ తో కలిసి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా కౌన్సిలర్ జాపాల భావన సుధాకర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు సమాజ సేవలో పాలుపంచుకోవాలని ఆయన సూచించారు. సమాజ సేవలో పాలుపంచుకున్న వారికి మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కాంటేకర్ మధుమోహన్, కౌన్సిలర్లు రాజమౌళి రాజు, బోదయాదగిరెడ్డి, శివకుమార్ గౌడ్, బాదావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు వెల్జాల్ విద్యార్థులు



కల్వకుర్తి తలకొండపల్లి సెప్టెంబర్ 12 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ): కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని విద్యార్థులు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలకు తేదీ 08.09.2024 ఆదివారం నాడు సరూర్ నగర్ స్టేడియం లో రంగారెడ్డి జిల్లా సబ్ జూనియర్ ఖో ఖో బాల బాలికలు ఎంపికలు నిర్వహించారు.అందులో వెల్జాల్ పాఠశాల నుండి 13 మంది పాల్గొన్నారు. అందులో నుండి బాలుర జట్టుకు పి. బన్నీ,బాలికల జట్టుకు కె. తేజశ్విని ఎంపిక కావటం జరిగింది. జిల్లా జట్టుకు ఎంపికైన వారికీ కుల్కచర్ల లో బాలురకు . పెద్ద అంబర్ పేటలో బాలికలకు శిక్షణ శిబిరంలో పాల్గొంటారు అలాగే ఈ జట్లు ఈ నెల 13 నుండి 15 వరకు హైదరాబాద్ లో జరుగు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో పాల్గొంటారని ఫీజికల్ డైరెక్టర్ పరమేష్ తెలిపారు. అలాగే ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నసీమ ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి అమనగల్ సెప్టెంబర్ 12 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ): అమనగల్ మండలం పరిధిలోని కోనాపూర్ గ్రామ పంచాయితీకి చెందిన మైలారపు ఆగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెల్సుకుని మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.మైలారపు ఆగయ్య కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటామని ఉప్పల వెంకటేష్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కడారి రాజు, పురుగుల జంగయ్య, కంబాలపల్లి రవి, సూరిగిమల్ల శేఖర్, పెంటయ్య, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించిన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 12 గురువారం అదనపు కలక్టర్ తన ఛాంబర్ లో ఎల్.ఆర్.ఎస్ పై మున్సిపల్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అక్రమ లే అవుట్లు, ప్లాట్ లు వనపర్తి జిల్లాలో ఎన్ని ఉన్నాయి, ఎక్కడెక్కడ ఉన్నాయి, ఎల్ ఆర్.ఎస్ కు దరఖాస్తు చేసుకున్న యజమానులు ఎక్కడెక్కడ ఉన్నారు అనేది గుర్తించి నిబంధన ప్రకారం ఉన్న వాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అందుకు అనుసరించాల్సిన మెళు కువలు, నిబంధనలను సిబ్బందికి అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ లు, టౌన్ ప్లానింగ్ అధికారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కేశంపేట రైల్వే గేట్ వద్ద మరమ్మతు పనులు



(నిజం న్యూస్) షాద్ నగర్ : షాద్ నగర్ పట్టణంలోని కేశంపేట రోడ్డు రైల్వే స్టేషన్ గేటు వద్ద రైల్వే సిబ్బంది మరమత్తు పనులను గురువారం చేపట్టారు.ఈ రోడ్డులో వెళ్లేవారు దీనిని గమనించగలరు ప్రస్తుతం రైల్వే గేట్ మూసి ఉంది కాబట్టి ప్రజలు తమ వాహనాల రాకపోకల విషయంలో గమనించగలరు.చటాన్ పల్లి గేటు నుంచి లేదా బైపాస్ ద్వారా పట్టణంలోకి ప్రవేశించవచ్చు..

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన గౌడ సంఘం నాయకులు



మాడ్గుల సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం): మండల పరిధిలోని కలకొండ గ్రామానికి చెందిన నాయిని జంగమ్మ బుధవారం సాయంత్రం మరణించగా గౌడ సంఘము ఆధ్వర్యంలో చింతపల్లి వెంకటయ్య గౌడ్ గురువారం వారి కుటుంబాన్ని పరిమర్శించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారాల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సాలయ్య గౌడ్, బూరెల సుమన్ గౌడ్,చింతపల్లి మల్లేష్ గౌడ్,పల్లె యాదయ్య,బూరెలా సురేష్,పల్లె నరేష్,చింతపల్లి మైసయ్య,చింతపల్లి సైదులు,ఎలిమినేటి శ్రీను, బూరెలా రమేష్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అతిగా మద్యం సేవించి పోలీస్ డయాల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి, అదే విధంగా..గ్రామంలో న్యూసెన్స్ చేసిన వ్యక్తికి ఏడు రోజుల జైలు శిక్ష



రామగుండం సెప్టెంబర్ 12,నిజం న్యూస్. రామగుండం పోలీస్ కమిషనరేట్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రసూల్ పల్లి గ్రామానికి చెందిన కోమటిరాజు,తండ్రి పేరు సత్తయ్య, అనునతుడు అతిగా మద్యం సేవించి, పలుమార్లు 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసులు యొక్క విలువైన సమయాన్ని వృధా చేసినందుకు మరియు అదేవిధంగా..గ్రామంలో న్యూసెన్స్ క్రియేట్ చేసినందుకుగాను,జైపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి చెన్నూరు గౌరవ కోర్టులో హాజరు పరచగా చెన్నూర్ కోర్టు మెజిస్ట్రేట్ శ్రీ రవి,7 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది.

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి



రామగుండం సెప్టెంబర్ 12,నిజం న్యూస్. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రామగుండం నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.ఈ మేరకు ఈ ప్రాంతాన్ని రోడ్ల అభివృద్ధి చేసేందుకు సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆర్ అండ్ బి ప్రత్యేక కార్యదర్శి హరి చందన దాసరి గారిని ఈరోజు హైదరాబాదులోని ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఏర్పాటు అనంతరం రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని మరింత రోడ్ల అభివృద్ధి చేసేందుకు తగినన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు.ఆర్ అండ్ బి నుంచి నిధులను సకాలంలో మంజూరు చేసి నియోజకవర్గంలో అభివృద్ధికి సహకరించాలని కోరారు.పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఈ ప్రాంతానికి తగినన్ని నిధులు కేటాయించాలని పేర్కొన్నారు.ఈ విషయంలో స్పెషల్ సెక్రటరీ హరి చందన దాసరి స్పందించి తగినన్ని నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రజలు సహకరించాలన్నారు.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి,సూచన మేరకు సంక్షేమ పథకాల అమలుతో పాటు అర్హులైన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

## లక్ష్మణ్ నాయక్ దంపతులచే వినాయకునికి విరాళాలు



గార్ల, సెప్టెంబర్ 12, నిజం న్యూస్:- గార్ల పట్టణంలో మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, శ్రీమతి భారతి దంపతుల ఆధ్వర్యంలో గార్ల వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రతి విగ్రహానికి 50 కేజీల బియ్యం అందజేసినందుకు సంబంధిత భక్తులు ప్రజలు అభినందనలు తెలియపరిచారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని వినాయకుని వేడుకుంటూ, నవరాత్రుల ఉత్సవాలను నిమజ్జనాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరగాలని గంగావత్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో శీలంశెట్టి రమేష్ పానుగంటి రాధాకృష్ణ గణేష్ కోట ఉత్తరయ్య మీగడ శ్రీను రవీందర్ మేస్త్రి రెడ్డి మల్ల సంపత్ రెడ్డి మల్ల ఉమేష్ తాళ్లూరి శీను పాష వెంకన్న తదితరులు పాల్గొంటూ వాహనాలతో వెహికల్ తో ఊరేగింపు చేశారు.

## గణపతి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం



బయ్యారం :సెప్టెంబర్.12(నిజం చెపుతాం )మహబూబాబాద్ జిల్లా బయ్యారం బస్టాండ్సమీపంలో గల కోటి సెంటర్ నందు ఏర్పాటు చేసినటువంటి గణేష్ మండపం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో బాగా మండపం వద్ద గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మహా గణపతిని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను సంతోషంగా నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసినందుకు కోటి సెంటర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..

# కార్మికులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి
# గోలివాడ ప్రసన్న కుమార్ డిమాండ్



రామగుండం సెప్టెంబర్ 12,నిజం న్యూస్. స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మొదటగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్ ఇచ్చిన హామీలను వీడియో ద్వారా ప్రదర్శించారు.అనంతరం మాట్లాడుతూ...సింగరేణి కాలరీస్ కంపెనీ పుట్టినప్పటి నుండి కార్మికులు వారి చెమటను,రక్తాన్ని చిందించి లక్షల కోట్ల రూపాయలు కంపెనీకి, ప్రభుత్వానికి ఆదాయాన్ని ఆర్జించి పెట్టారని,లక్ష మందికి పైగా కార్మికులు నేడు రిటైర్మెంట్ తరువాత వచ్చే పెన్షన్ లతో దీనావస్తలో జీవనం సాగిస్తున్నారని,ఇప్పటికి కేవలం 300 రూపాయలు,1000 రూపాయల పెన్షన్ అందుకునే కార్మికులు, వారిపై ఆధారపడ్డ కుటుంబాలు ఉన్నాయని,ప్రస్తుతం 70,75 సంవత్సరాల వయస్సులో కుటుంబ పోషన కోసం కూలీ పనులకు,ఏదైనా దుకాణాలలో పనివాళ్లుగా సింగరేణి రిటైర్డ్ కార్మికులు పని చేస్తున్నారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రిటైర్ అయిన ప్రతీ సింగరేణి కార్మికునికి వృద్ధ వయసులో గౌరవప్రదంగా జీవించేలా వారందరికి కనీస పెన్షన్ 18,000 రూపాయలు చేయాలని,అలాగే 20,000 మందికి పైగా సింగరేణి కార్మికులు మారుపేర్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వారి కుటుంబ సభ్యులు సింగరేణి ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు పొందడానికి,పెన్షన్లు తీసుకోడానికి,ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సింగరేణి కార్మికుల పిల్లలు వారసత్వ ఉద్యోగాల కోసం తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు.మానవతా దృక్పధంతో సింగరేణి కార్మికుల మారు పేర్ల సమస్యను పరిష్కరించాలని అన్నారు. అంతేకాకుండా సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచి కోల్ ఇండియాలో ఇస్తున్న విధంగా హైపవర్ వేతనాలు ఇవ్వాలని,తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కోటి ఇరవై లక్షల మంది సంఘటిత అసంఘటిత కార్మికులకు ఇప్పుడు వస్తున్న వేతనాలతో నెల గడవడం చాలా కష్టతరం అవుతున్నదని,నెలకు వారు అప్పులు చేయకుండా జీవించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని, సంఘటిత అసంఘటిత కార్మికుల వేతనాలపై ఒక కమిటీని వేసి,వారి జీవన ప్రమాణాలు పెరిగే విధంగా, వేతనాలు పెంచడానికి కృషి చేయాలని అన్నారు.సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కి జీవనాడి అని, తెలంగాణ రాష్ట్రం లో 16 అసెంబ్లీ,3ఎంపీ స్థానాలలో విస్తరించి ఉన్నదని,అన్ని నియోజనవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే ఎమ్మెల్యేలుగా,ఎంపీలుగా ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారని,ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని సింగరేణి కార్మికుల సమస్యలను,కాంట్రాక్టు కార్మికుల సమస్యలను, సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యలను రాష్ట్ర సీయం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి కృషిచేయాలని బి.జనక్ ప్రసాద్ కి గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర పత్రికా ముఖంగా బహిరంగ లేఖ విడుదల చేయడం జరిగింది.ఈ పత్రికా విలేకరుల సమావేశంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు,విద్యార్థి నాయకులు నాగుల శివకుమార్,యువజన నాయకులు మొలుగూరి మహేష్,కుమ్మరి నాగార్జున, అక్కపెల్లి చంద్రశేఖర్ ఆజాద్,పొడిషెట్టి మణిదీప్,మహిళా నాయకురాళ్లు గోలివాడ సరిత,గుంటి విజయలక్ష్మి,బద్రి లక్ష్మి, మామిడిపల్లి రాజేశ్వరి, ఇరుకుల్ల లక్ష్మీ,కాంపెల్లి శంకరమ్మ, దానవేన రమ తదితరులు పాల్గొన్నారు.

# కోల్ బెల్ట్ లో పవర్ ప్లాంట్ ఏర్పాటు గురించి సీఎం పర్సనల్ సెక్రెటరీ మాణిక్ రాజ్ కన్నన్ ను,కలిసిన రామగుండం శాసనసభ్యులు



రామగుండం సెప్టెంబర్ 12, నిజం న్యూస్. సానుకూలంగా స్పందించిన సీఎం పర్సనల్ సెక్రటరీపెద్దపల్లి జిల్లాలోని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న 1800,మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ విషయంలో అన్ని విధాల సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి,పర్సనల్ సెక్రటరీ మానిక్ రాజ్ కన్నన్ ను స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్,మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ మేరకు హైదరాబాదులోని ఆయన క్యాంపు ఆఫీసులో కలిసి పుష్పగుచ్చం అందించారు.గత ప్రభుత్వాలు చేయలేని విధంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు.విద్యుత్ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించిన విధి విధానాలు,ముందస్తు ప్రణాళికలు, అవసరమైన వనరుల గురించి కాసేపు చర్చించారు.విద్యుత్ ప్లాంటు ఏర్పాటు జరిగితే ఈ ప్రాంతం అభివృద్ధితో పాటు,అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని ఆయనకు తెలియజేశారు.తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ క్రమంలోనే ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.అందుకు ఆయన స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తెలియజేశారు.ఆ తర్వాత..సింగరేణి సంస్థ సీఎండీ బలరాం నాయక్ ను కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సంస్థ సీఎండి బలరాం నాయక్ ను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గారు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి గురించి ఇటీవల గోదావరిఖనికి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులు ఈ ప్రాంత అభివృద్ధికి మరింత దోహదపడతారని పేర్కొన్నారు.ఇదే క్రమంలో రామగుండం ప్రాంతంలో హైడల్ ప్రాజెక్టు ఏర్పాటుతోపాటు,1800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు తొలిగా అడుగు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.ఈ క్రమంలో సింగరేణి సంస్థ తమ వంతు పూర్తి సహకారాన్ని అందజేయాలని సిఎండి ని శాసనసభ్యులు కోరారు.ఇందుకు గాను స్పందించిన సీఎండీ సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్లాంటు ఏర్పాటుకు యాజమాన్యం తరఫున సహకరిస్తామని పేర్కొన్నట్లు శాసనసభ్యులు తెలియజేశారు.

# మంచిర్యాల జిల్లా మందమర్రి లోనీ ఒక ఇంట్లో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై దాడి చేసిన రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు



రామగుండం సెప్టెంబర్ 12,నిజం న్యూస్.పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకొని రూ. 8,700. (ఎనిమిది వేల ఏడు వందల రూపాయల) నగదు,07 సెల్ ఫోన్లు స్వాధీనంరామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని,పాత బస్టాండ్ ఏరియాలోని ఒక ఇంట్లో అర్ధరాత్రి సమయంలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్,ఎస్ఐ ఉపేందర్ మరియు సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 07మంది పేకాట రాయుళ్లు మరియు అక్కడే ఉన్న ఇంటి యజమాని తో కలిపి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని, 8,700 రూపాయల నగదు,07 మొబైల్ ఫోన్లు,పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**నిందితుల వివరాలు....**

1).రాచర్ల అనిల్ కుమార్. తండ్రి పేరు ప్రభాకర్,వయస్సు:48, కులం: వైశ్య, ఓసీ సీ:వ్యాపారం,ఆర్/ఓ. మందమర్రి అంగడి బజార్. 2) రాకం సంతోష్,తండ్రి పేరు మల్లయ్య,వయస్సు:37,కులం: మున్నూరు కాపు.ఓ సీ సీ: వ్యాపారం, ఆర్/ఓ.పాత బస్టాండ్ మందమర్రి. 3).కలకోటి శంకర్,తండ్రి పేరు ఐలయ్య,వయస్సు:41,కులం: వడ్రంగి, ఓ సి సి:సింగరేణి ఉద్యోగి,ఆర్/ఓ,శాంతి నగర్,మందమర్రి .4).రాచర్ల రవికుమార్, తండ్రి పేరు శంకరయ్య, వయస్సు:49,కులం :వైశ్య, ఓ సి సి:వ్యాపారం,ఆర్/ఓ. అంగడి బజార్, మందమర్రి. 5).జక్కని సత్యం,తండ్రి పేరు లక్ష్మణ్,వయస్సు:36,కులం: పెర్క, ఓ సి సి: వ్యాపారం,ఆర్/ఓ.పాత బస్టాండ్మందమర్రి.6).ఈగ రవికిరణ్, తండ్రి పేరు చంద్రయ్య,వయస్సు: 45,కులం:పద్మ శాలి,ఓ సి సి:వ్యాపారం, ఆర్/ఓ మార్కెట్ మందమర్రి7.ఎర్రం రాజన్న, తండ్రి పేరు బాపు,వయస్సు:44, కులం: కుమ్మరి, ఓ సి సి: వ్యాపారం,ఆర్/ఓ,బస్టాండ్ మందమర్రి.8.మంది సభ్యులు మరియు ఇంటి యజమాని బొరిగం వెంకటేష్ ను ప్లేయింగ్ కార్డ్స్,8,700 నగదు,7 మొబైల్స్,పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు, మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం మందమర్రి ఎస్ ఐ కి అప్పగించడం జరిగింది.

## గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలు..

**- సి.సి కెమెరాల పర్యవేక్షణ లొ గణేష్ శోభయాత్ర.**

**- జిల్లా వ్యాప్తంగా 1706 గణేష్ విగ్రహాల ఏర్పాటు.**

**- ఇటీవల కురిసిన వర్షాలకు ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, చెరువులు.**

**- కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు పాటించాలి.**

**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12,( నిజం న్యూస్)గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమర్జనమునకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ కోరారు.పోలీసువారిసూచనలకుఅనుగుణముగానిర్వాహకులు ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలనుచేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు,స్థానిక గజ ఈతగాళ్లు ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖ ల సమన్వయము తో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలనుతీసుకుంటున్నామనితెలిపారు.నిమజ్జనంసందర్భంగా డీజేలు,సౌండ్సిస్టంలు,బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదనితెలిపారు.ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని ఊర్లలోని పెద్దలు పిల్లలకు తెలియజేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు.చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.వినాయకనిమజ్జనుశాంతియు తంగా,సామరస్యంగాజరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.

## సీతారాం తండా వాసులకు సుమారు 60 వేల విలువైన నిత్యావసర సరుకులు అందజేత



డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి మరిపెడ సెప్టెంబర్ 12 నిజం న్యూస్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆఖరు పరివాహ ప్రాంతమైన సీతారాం తండా వరద ఉధృతికి లోను కావడంతో ఇంటిలో ఉన్న వస్తువులన్నీ పోగొట్టుకొని నిరాశ్రయులైన వారికి సుమారు 60 వేల విలువైన నిత్యవసరాలను వారి కుమారుడు కీర్తిశేషులు డాక్టర్ మనోకృష్ణ జయంతిని పురస్కరించుకొని వారికి అందజేసినట్లు గుండెపుడి యల్.యఫ్.యల్ ప్రధానోపాధ్యాయులు గుగులోత్ నామా - శోభ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరాశ్రయులైన వారికి నిత్యావసర సరుకులుఅందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు డాక్టర్ మనోజ్,రెడ్డి,పిఆర్టీయూ మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు దోమల.లింగయ్య,ఇస్లావత్.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో టీ షర్టుల పంపిణీ

**- ఏజెన్సీలో విద్యాభివృద్ధికి తోడ్పాటు నందిస్తున్నాం: జేడీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ పింగళి కవితారెడ్డి**




నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 12(నిజం న్యూస్ )ప్రభుత్వ పాఠశాల పిల్లలకు టీ షర్టుల పంపిణీని జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఖానాపురం మండలం దబీర్ పేట పీ.ఎస్, జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో, టీడబ్ల్యుపీఎస్ రాం నాయక్ తండాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జేడీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ పింగళి కవితా రెడ్డి బుధవారం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కవితా రెడ్డి మాట్లాడుతూ.. 'అభివృద్ధిలో భాగస్వాములం అవుదాం' అనే నినాదంతో పేద పిల్లలకు టీ షర్టులు , లైబ్రరీ బుక్స్ అవసరాన్ని బట్టి అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నట్లు స్పష్టం చేశారు. రానున్న కాలంలో జేడీ ఫౌండేషన్ సేవల్ని మరింత విస్తృత పరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రాం, లక్ష్మయ్య, సౌజన్య, ఉపాధ్యాయులు కృష్ణ మూర్తి, కిష్టయ్య, రాజశేఖర్, భాస్కర్, లింగారెడ్డి, లింగ మూర్తి,మదన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరిపడ లెక్చరర్లను నియమించాలి



**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాలేజ్ ముందు నిరసన**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు**

తొర్రూరు సెప్టెంబర్ 12 (నిజం న్యూస్)తొర్రూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరిపడా లెక్చరర్ లేక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మాధవ్ అన్నారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎకనామిక్స్ ,ఫిజిక్స్,బాటనీ ,జూవాలజీ లెక్చరర్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు... సబ్జెక్టులకు సరిపరా లెక్చరర్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేరు అన్నారు ప్రభుత్వం గవర్నమెంట్ కాలేజీలను అభివృద్ధి చేస్తుంది అనుకుంటూనే కనీసం కాలేజీలలో లెక్చరర్లను నియమించడం లేదు అన్నారు కావున తక్షణమే డిఐఈఓ స్పందించి లెక్చరర్లు నియమించాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్,మహేష్,వినయ్,ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులు ఆర్ఎంపి పి.ఎం.పి.ల నిరసన విజయవంతం

చెన్నరావుపేటరిపోర్టర్ సెప్టెంబర్ 12(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండలంలో వివిధ గ్రామాల నుంచి ప్రజలు మరియు గ్రామీణ వైద్యులు మండల డిప్యూటీ తహశీల్దార్ కి మెమోరండం ఇవ్వడం జరిగినది . గ్రామీణ వైద్యులు ఆపదలో ప్రథమ చికిత్స చేయడం ప్రజల శ్రేయస్సుకు మంచిది అని తహసిల్దార్ కి విన్నవించారు చెన్నారావుపేట మండలంలో వివిధ గ్రామాలలో ఆర్.ఎం.పి పి.ఎం.పి ల పై .టి ఎస్ ఎం సి మరియు డి ఎం హెచ్ ఓ దాడులు నిర్వహించడంతో . వారికి నిరసనగా9/9/2024 నుడి 12/9/2024.వరకు నాలుగు రోజులు పూర్తిగా ప్రథమ చికిత్స చేయడం బంద్ చేయడం జరిగినది దానితో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు .ఊరిలో ఉంటూ మాకు కనీసం అవసరానికి పనికి వచ్చే గ్రామీణ వైద్యులను . ప్రథమ చికిత్స చేయడం చట్టరీత్యా నేరం అనడం బాధాకరమని వాపోయారు ఆగ్రహానికి లోనైన ప్రజలు వీధిలోకి వచ్చి క్వాలిఫై డాక్టర్స్ గ్రామీణ ప్రాంతంలో 24 గంటలు వైద్య సేవలు అందించకపోవడం వలనే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు . ఆ ఇబ్బంది నుంచి బయటపడడం కోసం గ్రామీణ వైద్యులు . తమకు తోచిన ప్రథమ చికిత్స చేసి పెద్ద ఆసుపత్రికి పంపించేవారు. గ్రామీణ వైద్యులు లేకుంటే ప్రజలు ఇబ్బంది పడతారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో. డిప్యూటీ తహసిల్దార్ రజిని మరియు రవి. గ్రామీణ వైద్యులు ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రజలకు న్యాయం జరిగేలా పరిపాలన చేపట్టాలి

**- బి జే పి జిల్లా కార్యవర్గ సభ్యులు వాసం సారయ్య**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 12(నిజం న్యూస్ )కొత్తగూడ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసం సారయ్య గారు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని బూటకపు మాటలు చెబుతూ గద్దెనెక్కి మహిళలకు ఉచిత బస్సు అమలు చేసి మిగతావి గాలికి వదిలేసారని ఉచిత బస్సు ప్రయాణం ఇస్తున్నామంటూ ఉన్న బస్సులను సగానికి సగం తగ్గించారంటూ దీనివలన 60 మంది ప్రయాణం చేయాల్సిన బస్సులో 100కు పైగా జనాలు ఎక్కి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఏజెన్సీ మండలాలైనా కొత్తగూడ గంగారం రెండు మండలాల పేరున క రెండు లేక మూడు బస్సులే పంపించడం వలన ఏజెన్సీ మండలాల ప్రజలు అనేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి కొత్తగూడ గంగారం మండలాలకు అన్ని రూట్ లలో బస్సులు కేటాయించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని రూట్లలో సరిపోయే విధంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం బూటకపు మాటలు వీడి రాష్ట్ర ప్రజలకు న్యాయం జరిగేలా పరిపాలన చేపట్టాలని లేనియెడల రాబోయే స్థానిక ఎలక్షన్లలో ప్రజలు తమ ఓటు హక్కుతో తగు బుద్ధి చెప్తారని అన్నారు

# ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు

**- జిల్లాలో భారీ వర్షాలు వరదల నేపథ్యంలో దెబ్బతిన్న గ్రామాలలో,**
**- ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ, శానిటేషన్, వైద్య శిబిరాలు ఏర్పాటు.**
**- ఇంటింటికి సర్వే నిర్వహించి తాగునీరు, ఆహారం ఇతర అన్ని వసతులు అందిస్తున్నాం.**
**- జిల్లా ప్రత్యేక అధికారుల ద్వారా దెబ్బతిన్న గ్రామాలలో సహాయ కార్యక్రమాలు.**
**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12,( నిజం న్యూస్)జిల్లాలో భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో దెబ్బతిన్న గ్రామలలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు దుబ్బ గడ్డ తండ, మోదుగు గడ్డ తండా, పి.నర్మదా, జడ్పీ సీఈఓ ,ములకలపల్లి వరలక్ష్మి జిల్లా వెల్ఫేర్ అధికారిని, ఉల్లేపల్లి మదన్ మోహన్ రాజు,డిఆర్డిఓ,సీతారాంతండా, బాలీని ధర్మారం, వెంకటేశ్వర్లు, డిసిఓ, రావిరాల జినుగు మరియన్న, ఉద్యానవన అధికారి, లను ప్రత్యేక అధికారులుగా నియమించారు వారు, వరదల రోజు నుండే స్థానిక తహసిల్దార్స్ , ఎంపీడీవోలు, సంబంధిత విభాగాల సిబ్బందితో కలిసి విధులు నిర్వహిస్తూ ప్రజలకు నిత్యవసర సరుకుల పంపిణీ, సానిటేషన్, చేపిస్తూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్వ్యాధులురాకుండాముందస్తుజాగ్రత్తలుతీసుకుంటున్నారు,త్రాగు నీరు,ఆహారం,అందిస్తున్నారు, బాధితుల ఇంటింటి సర్వే నిర్వహించి నివేదికను సిద్ధం చేయడం, వారికి కావలసిన ఇతర వసతులు అన్ని కల్పిస్తూ నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు,జిల్లా కలెక్టర్ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం టెలి కాన్ఫరెన్స్, లు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేస్తూ గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బాధితులకు మనోధైర్యం అందిస్తున్నారు, వరదల కారణంగా కేసముద్రంలో ఆగిన వివిధ రాష్ట్రాలకు వెళ్ళవలసిన ట్రైన్స్ లలో ప్రయాణికులకు ఆహారం, పాలు, ఫుడ్, అందించి సురక్షితంగా వారి వారి స్వస్థలాలకు (60) బస్సుల ద్వారా తరలించారు,బాధితులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పక్కా ప్రణాళికతో జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతుంది.వరద బాధితులకు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఐటిసి, రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, బిల్డర్స్ అసోసియేషన్, డిఎస్ఆర్ , నిర్వాన్, ఎన్ఎస్ఎస్, కిసాన్ సేవా పరివార్, ఈనాడు గ్రూప్స్, ఆర్య వైశ్య సంఘం, ఎన్నారై లు, తదితర స్వచ్ఛంద సంస్థలు ఆర్గనైజేషన్ వరద బాధిత ప్రాంతాలలో నిత్యవసర వస్తువులు, ఫుడ్, దుప్పట్లు, పంపిణీ చేస్తూ వారిని ఆదుకుంటున్నాయి.వరదల సమయంలో బాధితుల కోసం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా యంత్రాంగం, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ, అన్ని విభాగాలు కలిసి ఇప్పటికీ సహాయక చర్యలు, రోడ్ల మరమ్మత్తులు, సానిటేషన్, వైద్య శిబిరాలు, నిర్వహిస్తూ కార్యక్రమాలుకొనసాగుతున్నాయి,వరద బాధితుల సహాయార్థం మరిన్ని స్వచ్ఛంద సంస్థలు, పుర ప్రముఖులు ముందుకు రావాలని, ప్రత్యేక అధికారులు, సిబ్బంది, అందరూ అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలని కలెక్టర్ కోరారు.వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు, రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలు, వాగుల ప్రమాద పై బాధిత సహాయార్థం జిల్లా కలెక్టరేట్ ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ (77) ఫోన్ కాల్స్ వచ్చాయి, వాటినీ సంబధిత అధికారులకు పంపి తక్షణ చర్యలు గైకొనడం జరిగింది.వరదల కారణంగా గ్రామాలలో సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులు, పట్టాలు తదితర సర్టిఫికెట్లు కోల్పోయిన వారి వివరాలు సేకరించి, క్రొత్తవి జారీ చేయుటకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు.

## అందరూ భక్తి భావం పెంపొందించుకోవాలి

**-పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి**



తొర్రూరు సెప్టెంబర్ 12 (నిజం న్యూస్)అందరూ భక్తి భావం పెంపొందించుకోవాలని,ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని 16వ వార్డులో బాల వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ ప్రారంభించారు స్థానిక కౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...వినాయకునికి పూజలు చేయడం వల్ల కష్టాలు తొలగిపోతాయని%ౌ%. వినాయక చవితి పండగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో,ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ప్రజలందరూ గణేష్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.జ్ఞానం,శ్రేయస్సు, అదృష్టానికి స్వరూపుడుగా వినాయకుడిని కొలుస్తామని తెలిపారు.ఆయన ఆశీస్సులతో ఎలాంటి అడ్డంకులు లేకుండా వ్యక్తిగత,సామూహిక లక్ష్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. నూతన విశ్వాసం,సంకల్పంతో సరికొత్త ప్రారంభాలు నియోజకవర్గ సమగ్రాభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రతి శుభకార్యం మొదలు పెట్టేటపుడు ప్రథమ పూజలు అందుకునే వినాయకుడినే పూజిస్తామన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.600 మందికి అన్నదాన వితరణ చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, స్థానిక కౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ కౌన్సిలర్ పేర్ల యమునా జంపన్న,నాయకులు గంజి ప్రసాద్ రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి,ధరావత్ సోమన్న, దొంగరి శంకర్, టి విక్రాంతు, సరిత స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గార్ల పాకాల యేటిని సందర్శించిన కోదండరాం



గార్ల, సెప్టెంబర్ 12, నిజం న్యూస్:- తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ మలిదశ ఉద్యమకారులు ప్రొఫెసర్ కోదండ రామ్ గార్ల తుఫాన్ కారణంగా వరదలకు ప్రజలు ఇబ్బందులు పడే ప్రధాన సమస్యలు గార్ల పాకాల ఏటిని టీ జె ఎస్ ఆధ్వర్యంలో సందర్శించడం సెప్టెంబర్ 12న జరిగింది. సుమారు 25 గ్రామాల ప్రజలకు మరియు 15 వేల జనాభా రహదారి కలిగిన పాకాల ఏరు వర్షాకాలం సమయంలో సుమారు నాలుగు నెలలు రహదారి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఇట్టి విషయం అనేక సంవత్సరాలుగా వివిధ పార్టీలు ఆందోళన పోరాటాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కోదండరామ్ కు పాల్గొన్న ప్రజలు వివరించడం జరిగినది. ఇట్టి విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంతవరకు, పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి అమలపరుచుటకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వీరి వెంట గోపగాని శంకర్రావు మురళి తారక రామారావు అంబటి శ్రీను నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ కరెంటు మీటర్లు మంజూరి చేయాలి

**- మానుకోట మున్సిపాలిటీలో విద్యుత్ అధికారులు నిబంధనల పేరిట విద్యుత్ మీటర్లు మంజూరి చేయక ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు.**
**- మానుకోట విద్యుత్ అధికారులపై ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు సి డి ఎం ఎ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు.**
**- నిబంధనల పేరిట లబ్దిదారులను ఇబ్బంది పెడితే ప్రజల ఆగ్రహానికి గురికావలసి వస్తుంది.**
**ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12,( నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ అధికారులు సమిష్టిగా నిర్వహిస్తున్న పేదల ఇండ్లకు కరెంటు మీటర్ల మంజూరి పథకాన్ని సమగ్రవంతంగానిర్వహించాలని నిబంధనల పేరిట ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ కరెంటు మీటర్లు మంజూరు చేయాలని కోరుతూగురువారం రాష్ట్ర శాసనమండలి సభ్యులు తక్కెళ్ళ పెల్లి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న , వార్డు కౌన్సిలర్లు మార్నేని శ్రీదేవిరఘు, ఎడ్ల వేణు, టిఆర్ఎస్ నాయకులు రవికుమార్, మారినేని కిరణ్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎస్సీ ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఎం.ఎల్.సి తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ఎలక్ట్రిసిటీ సి డిఎంఏ కి ఫోన్ చేసి మహబూబాబాద్ మున్సిపాలిటీలో విద్యుత్ అధికారులు నిబంధనల పేరిట విద్యుత్ మీటర్ మంజూరి చేయుటకు ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని తక్షణం ఇంటి నెంబర్లతో సంబంధం లేకుండా లబ్ధిదారుల నుండి అఫిడవిట్లు స్వీకరించి కరెంటు మీటర్లు మంజూరు చేయాలని లేనియెడల ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది. ప్రజల ఆమోదయోగ్యంగా ఉండే విధంగా నిబంధనలను సడలించవలసిందిగా ఈ స్కీము గడువు ఈ నెల 15 వ తారీకు న ముగియ నున్నందున తక్షణం లబ్ధిదారులను గుర్తించి వారికి మీటర్లు అందించే కార్యక్రమం పూర్తి చేయవలసిందిగా ఎమ్మెల్సీ రవీందర్రావు కోరడం జరిగింది.

## జిల్లా కలెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ డిడి కు ఆదేశాలు జారీ చేయాలి

**- బదిలీ అయిన ఉద్యోగులు వెంటనే విధుల్లోకి చేరే విధంగా తేజావత్ వాసు నాయక్,**
**- ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. బోడ రమేష్ నాయక్ జిల్లా అధ్యక్షుడు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను గురువారం కలిసి గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో బదిలీ లలో జరుగుతున్న అక్రమాలపై వినతి పత్రం ఇచ్చిన అనంతరం తేజావత్ వాసు నాయక్ మాట్లాడుతూ, మహబూబాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులకు గత నెల క్రితం జనరల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీ కావడం జరిగింది. కానీ దాదాపుగా నెల గడుస్తున్న కూడా కొంతమంది ఉద్యోగులు గత పది సంవత్సరాల నుండి అవినీతి, అక్రమాలకు అలవాటు పడ్డ ఉద్యోగులు వారికి ట్రాన్స్ఫర్ అయిన ప్రదేశాలకు వెళ్లడం లేదు. కావున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సాధారణ కౌన్సిలింగ్ లలో బదిలీ అయిన టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగులను వెంటనే వారికి ట్రాన్స్ఫర్ అయిన ప్రదేశాలకు వెళ్లే విధంగా గిరిజన సంక్షేమ శాఖ డిడి కు ఆదేశాలు జారి చేయాలని కోరారు.

## "జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

**- డి.రవీంద్రశర్మ మహబూబాబాద్ జిల్లా ప్రధానన్యాయమూర్తి**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12, (నిజం న్యూస్)ఈనెల 28వ తారీఖున మహబూబాబాద్ జిల్లా కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని జిల్లా జడ్జి డి.రవీంద్రశర్మపిలుపునిచ్చారు. గురువారం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లాలోని ఉన్నత పోలీసు అధికారులతో జరిగిన 28 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ మీటింగ్లో జడ్జి మాట్లాడుతూ, జిల్లా కోర్టులో పరిధిలో అన్ని కోర్టులలో కొన్ని వేల కేసులు పెండింగులో ఉన్నాయని, ఈ కేసులన్నింటినీ రెగ్యులర్ కోర్టుల్లో పరిష్కారం పరిష్కారం చేయాలంటే చాలా సంవత్సరాలు పడుతుందని చెప్పారు. అందుకని కేసులను రాజీ చేసుకునేందుకు ఇదే మంచి అవకాశమని అదేవిధంగా లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన అన్ని కేసులను రాజీ చేస్తారని, ఈవిదంగా రాజీ రాజీచేసుకోవడమంటే ఇరుపక్షాలు గెలిచినట్లే లెక్క అని, అప్పుడు ఇరుపక్షాలకు కక్షలు కార్పన్యాలు తగ్గి ఇరువురు స్నేహభావంతో మెలగడానికి అవకాశం ఏర్పడుతుందని, అదేవిధంగా ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా ఎంతో శ్రమను తగ్గించుకున్న వారు అవుతారని ఈ సందర్భంగా జిల్లా జడ్జి తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ సెక్రటరీ అయిన సురేష్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మహబూబాబాద్ తిరుపతిరావు, జిల్లా కోర్ట్ పీపీ చిలుకమారి వెంకటేశ్వర్లు, అదే విధంగా అన్ని పోలీస్ స్టేషన్ల నుండి సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు హాజరై లోక్ అదాలత్ లో పెద్దమొత్తంలో కేసులను రాజీచేసే ప్రయత్నం చేస్తామని అదనపు ఎస్పీ హామీ ఇస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం పృథ్వి యూత్ సభ్యులు



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం) గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామం లో పృథ్వి యూత్ ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబాలకు సంబంధించిన ఏర్పుగొండ అజయ్ అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబానికి పృద్వి యూత్ఆధ్వర్యంలో 25000 వేల రూపాయలు సహాయం చేయడం జరిగింది మరియు వీరస్వామి( దాసు) మరణించడం జరిగింది వారి కుటుంబానికి పృథ్వి యూత్ తరఫున 3000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది అదేవిధంగా అనారోగ్యంతో చనిపోయిన కుటుంబానికి సాయం చేయడం జరిగింది పూనం లచ్చమ్మ వారి కుటుంబానికి కూడా 2000 రూపాయలు సహాయం చేయడం జరిగింది పృథ్వి యూత్ సభ్యులు అందరూ పాల్గొనడం ఈ కార్యక్రమంలో ముత్యం శ్రీనివాస్ దోసపాటి శ్రీనివాస్ బత్తుల రమేష్ పుల్లూరి రాజు మేరేడి చంద్రశేఖర్ చిట్టి మల్ల ప్రవీణ్ గోపగాని అశోక్ కామ గాని స్వామి

# ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు





గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం) గూడూరు మండల కేంద్రంలో చంద్రు గూడెం లో నివాసముంటున్న మొహమ్మద్. అజీద్ మరియు మొహమ్మద్ యాకూబ్ పాషా ఇటీవల ఆరోగ్యం బాలేక చనిపోవడం జరిగింది వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపుతూ 75 కేజీల బియ్యం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి.వాంకుడోత్ కొమ్మాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి టౌన్ ప్రెసిడెంట్ రాస మల్ల యాకయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు చంటి స్వామి,జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి రసూల్, మైనార్టీ అధ్యక్షుడు ఎస్డి సయ్యద్ మండల ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్, మండల కార్యదర్శి సూర గంగయ్య, మండల సీనియర్ నాయకులు రాస మల్ల రాములు, మండల శ్రీను రాచర్ల నాగయ్య, టౌన్ కార్యదర్శి సూర శీను, టౌన్ యూత్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు, మండల మైనార్టీ నాయకులు ఎండి హుస్సేన్ ఎండి అంకూస్ ధనిష్ అంజు మాషూకు యూత్ నాయకులు ఎండి షాజహాన్, శివరాత్రి శ్రీనివాస్, సునీల్ అరకల కళ్యాణ్, దోమ శ్రీను మధుకర్ కురింద కళ్యాణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు..

## -సిపిఎం గార్ల,బయ్యారం మండలాలలో సంతాపం.

బయ్యారం:సెప్టెంబర్. 12.(నిజం చెపుతాం)గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణించడంపై ఆ పార్టీ గార్ల, బయ్యారం మండలాల మండల కమిటీలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి.పార్టీ లో ఎస్ఎఫ్ఐ లో ప్రాథమిక సభ్యత్వం తీసుకొని విద్యార్థి లోకంలో అనేకమైన సమస్యలపై పోరాటాలు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి విద్యా రంగంలో చట్ట పరమైన వ్యవస్థలను ఏర్పాటు చేయడంలో కీలకంగా వ్యవహరించారని, ఆ తర్వాత చదువుతోపాటు రాజకీయంగా ఆ పార్టీ యువజన సంఘం (డివైఎఫ్ఐ) లో రాష్ట్ర కార్యదర్శిగా సమాజంలో యువత పాత్రను ప్రభుత్వాలకు తెలియజేయడంలో కీలక భూమిక పోషించారని ఆ తరువాత అంచ లంచలుగా ఎదుగుతూ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా తదనంతరం పార్టీ జాతీయ కార్యదర్శిగా పనిచేశారని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా మారుతున్న సమాజంలో ప్రజలకు దగ్గరగా అవినీతి,అక్రమాలు, కార్మిక సంఘాల హక్కులపై నిరంతర పోరాటాలు, రైతాంగ సమస్యలపై నిరంతర పోరాటాలకు పార్టీని ముందుండి నడిపించారని ఆ పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు, కందునూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి గురించి ఇరువురు మాట్లాడుతూ ఏచూరి ప్రస్తానాని తెలిపారు సీతారాం ఏచూరి మద్రాస్ (ప్రస్తుతం చెన్నై)లో తెలుగు కుటుంబంలో 12 ఆగస్టు 1952న జన్మించారు. ఆయన తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్‌లో ఇంజినీర్. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారి. వీరి మేనమామ మోహన్ కందా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఏచూరి బాల్యం హైదరాబాద్‌లోనే గడిచింది.



ఇక్కడి ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో 1970లో సీబీఎస్‌సీ హయ్యర్ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. ప్రఖ్యాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థిక శాస్త్రంలో బీఏ పూర్తి చేశారు.జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అక్కడే పీహెచ్‌డీలో చేరినా ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు కావడంతో దాన్ని కొనసాగించ లేక పోయారు. సీతారాం జర్నలిస్టు సీమా చిశ్తీని వివాహం చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు సంతానం.

### విద్యార్థి నేతగా రాజకీయాల్లోకి:-

ఎస్ఎఫ్ఐ విద్యార్థి నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు సీపీఐ(ఎం)లో చేరారు. జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్‌కు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరాత్‌తో కలిసి జేఎన్‌యూను వామపక్ష కోటగా మార్చారు. ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు.1984లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీలోకి వెళ్లిన ఆయన 1992లో ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఐ(ఎం) మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2018 హైదరాబాద్ మహాసభలోనూ, 2021 కోజికోడ్ మహాసభలోనూ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు.

### ప్రజాసమస్యలపై గళం:-

ప్రజాసమస్యలు, ఇతర అంశాలపై గళం విప్పుతూ.. ఎగువ సభలో సీతారాం ఏచూరి గుర్తింపు పొందారు.1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్' ముసాయిదాను రూపొందించడంలో మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంతోపాటు ఏచూరి కీలక పాత్ర పోషించారు. 2004లో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంలోనూ ఏచూరిది ముఖ్య భూమిక. రచయితగానూ మంచి గుర్తింపు ఉంది. 'లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్' పేరిట ఓ ఆంగ్లపత్రికకు కాలమ్స్ రాశారు. 'క్యాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ టుడే', 'సోషలిజం ఇన్ ఛేంజింగ్ వరల్డ్', 'మోదీ గవర్నమెంట్: న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం', 'కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం' వంటి పుస్తకాలు రాశారు. ఆ పార్టీ అధికారిక పత్రిక పీపుల్స్ డెమోక్రసీ పత్రికకు సుధీర్ఘకాలం సంపాదకులుగా పనిచేశారు.

# పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విద్యా శాఖ అధికారి



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం)గూడూరు మండలంలోని తీగలవేణి ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి వి రాజేశ్వర్ ఆకస్మికంగా సందర్శించడం జరిగినది, ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,లాంగ్ ఆట నేమ్స్ ఉన్నట్లయితే వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని తెలిపారు, 10 వ తరగతి లో విద్యార్థులందరూ పాస్ అయ్యేలా మరియు 10/10 జి వీ ఏ సా ధి ం చే వి ధ ం గా కృషిచేయాలన్నారు.అలాగే ప్రతి ఉపాద్యాయుడు తమ సబ్జెక్టులో స్లో లెర్నర్స్ ఉన్నట్లయితే వారిని దత్తత తీసుకొని పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు,ఈరోజు విద్యార్థులకు అందించిన రాగి జావాను మరియు వంటగదిని పరిశీలించి విద్యార్థులకు మెనూప్రకారం శుచి, శుభ్రతతో భోజనాన్ని వడ్డించాలని అదేశించారు. ఈ కార్యక్రమం లో డిఈఓ తో పాటు ఏసిజి ఈ మందుల శ్రీరాములు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫరూక్ మరియు ఉపాధ్యాయ బృందం డీఈవో గారిని సన్మానించడం జరిగింది.

# ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ముందు ఎబివిపి నాయకులు ధర్నా



తంగళ్లపల్లి, సెప్టెంబర్ 12, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ముందు ధర్నా ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయం పైన స్పందించాలని, పీటిని, ప్రిన్సిపాల్ లపైన కేసులు నమోదు చేసి సర్వీస్ రెమువల్ చేయాలని అన్నారు. విద్యార్థినిల ఫొటోస్ వీడియోస్ వీడియో లు పిఈటీ ఎందుకు తీసిందో పూర్తి విషయలు ఎంక్వయిరీ కమిటీ వేసి ఇంకా ఎవరు ఎవరు ఉన్నారో వారిపైన కూడా చర్యలు తీసుకోవలని, జిల్లా కలెక్టర్ తో మాట్లాడిన ఏబీవీపీ నాయకులు. చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, బాత్ రూమ్స్ టాయిలెట్స్ సరిపోక విద్యార్థినిలు ఉదయం 4 గంటలకు లేచి క్యూ లైన్ కడుతున్న దుస్థితి గతంలో విద్యార్థినిలు అధికారులకు చెప్పిన వారు పట్టించుకో లేరని, గురుకుల హాస్టల్స్ జరుగుతున్న విషయాల పైన హై కోర్టు సిట్టింగ్ జడ్జి తో విచారణ చేసి, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, లేకుంటే తీవ్ర ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వంన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు, విభాగ్ లా కన్వీనర్ సామానపల్లి ప్రశాంత్, ఎల్లగందుల శ్రీనివాస్, ధనుష్, తిరుపతి, కార్తీక్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# 14 నుంచి ఎనీమియా నిర్ధారణ పరీక్షలు

## - గర్భిణులు, బాలింతలు, పిల్లలు, బాలికలకు
## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు షెడ్యూల్ ప్రకటించిన జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం

సిరిసిల్ల, సెప్టెంబర్ 12(నిజం చెపుతాం)జిల్లాలోని మహిళా శిశు సంక్షేమ శాఖకు చెందిన 587 అంగన్వాడి కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలు, బాలికలు, పిల్లలకు ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేసేందుకు కార్యాచరణ సిద్ధమైంది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ, డీఆర్డీఓ, పంచాయతీరాజ్, విద్యాశాఖ సంయుక్తంగా ఈ ప్రక్రియ చేపట్టనుంది. ఎనీమియా లోపంతో జిల్లాలో గర్భిణులు, బాలింతలు, బాలికలు, పిల్లలు ఉండకూడదనే సదుద్దేశంతో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారణ పరీక్షలు చేసేందుకు సిద్ధమవుతుంది.

### ఐదు రోజులు.. 587 కేంద్రాలు..

ఈ నెల 14, 17, 18, 19, 20 తేదీల్లో జిల్లాలోని సిరిసిల్ల, ఇల్లంతకుంట, గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్ళపల్లి వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి, వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్ మండలాల్లో పరీక్షలు చేయనున్నారు.

### 54,276 మందికి..

సిరిసిల్ల ప్రాజెక్టు పరిధిలో మొత్తం గర్భిణులు, బాలింతలు, 0-6 ఏండ్ల లోపు పిల్లలు, 10-19 ఏండ్ల లోపు బాలికలు మొత్తం 34, 267 మంది ఉన్నారు.వేములవాడ ప్రాజెక్టు పరిధిలో మొత్తం గర్భిణులు, బాలింతలు, 0-6 ఏండ్ల లోపు పిల్లలు, 10-19 ఏండ్ల లోపు బాలికలు మొత్తం 20,009 మంది ఉన్నారు.

### ఏఎన్ఎంలు, ఆశాల ఆధ్వర్యంలో..

గర్భిణులు, బాలింతలు, 0-6 ఏండ్ల లోపు పిల్లలు, 10-19 ఏండ్ల లోపు బాలికలకు ఆయా అంగన్వాడి కేంద్రాల వద్ద ఏఎన్ఎంలు, ఆశాల ఆధ్వర్యంలో ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేయాలని, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షించాలని, శిబిరాల సమాచారం విద్యా శాఖ సీఆర్పీలు లబ్ధిదారులకు చేరవేయాలని సూచించారు.

# బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



కోనరావుపేట, సెప్టెంబర్ 12(నిజం చెపుతాం) తెలుగు బాషా గూర్చి వివాదాస్పద వాక్యలు చేసిన కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బీజేపీ కోనరావుపేట మండల అధ్యక్షుడు గొట్టే రాంచందర్ ఆధ్వర్యంలో కోనరావుపేట మండల కేంద్రంలోని అంబెడ్కర్ కూడలిలో దహనం చేశారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ హిందీ భాషతో పోల్చుకుంటే తెలుగు భాష అంత ముఖ్యం కాదని తెలుగు భాషను అవమానించిన రాహుల్ గాంధీ రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలను అవమానపరచారాని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిడిమిడి జ్ఞానంతో ఉన్న రాహుల్ గాంధీ ప్రతిసారి ఏదో ఒక రకమైన వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేస్తూ తెలుగు ప్రజలను ఇటు తెలుగు జాతిని హిందువుల దేవుళ్ళను అవమానపరుస్తూన్నాడు. ఇటువంటి వారికి భారతదేశంలో చోటు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జింక వెంకటి, మోతుకు మోహన్, బెంద్రపు శ్రీనివాసరెడ్డి, వీరమళ్ళు శ్రీనివాస్,నర్సయ్య, ఎల్లం,లచ్చిరెడ్డి , మల్లేశం,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# నిమజ్జనానికి తరలి వెళ్లిన గణనాథుడు...



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (నిజం న్యూస్) జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం మూడు రోజులపాటు విశేషంగా పూజలు అందుకొని మంగళవారం రాత్రి నిమజ్జనానికి వెళ్తున్న సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, జిల్లా పోలీసులు ఘనంగా పూజలు నిర్వహించి గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ సుఖ సంతోషాలు కల్పించాలని, తాము కోరుకున్న పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని హా భగవంతుని ప్రార్థిస్తున్నాను అని ఎస్పీ తెలిపారు. జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సంతోషంగా, శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రియాజ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రఘురామయ్య గౌడ్, నరసింహులు, ప్రవీణ్, రఘువీర్ యాదవ్, శ్రవణ్, జిల్లా పోలీసులు ఆర్ ఐ నరసింహ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు తది తరులు పాల్గొన్నారు.


# నేనుసైతం మోక్షగణపతి సన్నిధిలో




## - మత సా మరస్యన్ని చాటుతున్న మహమ్మద్‌లి నిజమోద్దీన్

నిర్మల్ బ్యూరో సెప్టెంబర్12(నిజం చెపుతాము ప్రతినిధి )నేనుసైతం మోక్షేశ్వరుని సన్నిధిలో అంటూ ముందుకు వచ్చి భజన మండలితో జతకట్టి భజన సంకీర్తనలతో ఊర్రుతలూగిస్తూ తన గానామృతంతో గీతా లాపన చేస్తూ భక్తులను సైతం మైమరిపిస్తున్నాడు ఆ గానకోకిలనే తానూర్ మండలంలోని దాగం గ్రామానికి చెందిన మహమ్మద్ నిజాముద్దీన్ హిందువుల పండుగలకు నేనెప్పుడూ ముందుంటానని మనసుంటే మార్గం ఉంటదని ఆయన గురువారం రోజు లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలోని మోక్ష కర్ర గణపతి సన్నిధిలో తన భజన బృందంతో జతకట్టి భజన సంకీర్తనలు చేస్తుంటే భక్తుల సైతం మంత్రముగ్ధులయ్యారు సమాజంలో కుల మతాలు ప్రామాణికం కాదని మతసామరస్యాన్ని చాటాడు ఆగాన కోకిల తన చక్కటి భజన సంకీర్తనలతో గీతా లాపన చేసిన మహమ్మద్ నిజాముద్దీన్ ను పలువురు భక్తులు అభినందించారు

# రోడ్డాం బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు





జగిత్యాల, సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం) జగిత్యాల జిల్లాలోని అనంతారం స్టేజికి గుల్లపేట స్టేజ్ కి మధ్యలో ఒక వాగు ప్రవహిస్తుంది. దాని పేరు అనంతరం రోడ్డాం అని పిలుస్తారు. ఈ వాగుపై ఒక బ్రిడ్జి కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించబడి ఉన్నది. ఈ బ్రిడ్జి ఇప్పుడు పూర్తిగా చెడిపోయి ఉన్నది. ఎందరో అధికారులు, ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వారు కూడా దీనిపై నుండి ప్రయాణం చేస్తున్నప్పటికీ దీనిని చూసి చూడనట్లు వెళ్తున్న పరిస్థితి. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో అత్యధిక వరదలు రావడం వలన రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. ఇదే వాగుకు పై భాగంలో కమ్మనూరు వెళ్లే రూట్ లో కొత్త బ్రిడ్జి నిర్మించడం జరిగింది. కానీ ఇక్కడ మాత్రం కట్టడం లేదు బ్రిడ్జి ఇంత చిన్నగా అయిపోయి లోతులో ఉన్నప్పటికీ ప్రతి సంవత్సరం వరదలు రావడంతో రాకపోకలు నిలిచిపోయినప్పటికిని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు అది కాస్త చివరకు పూర్తిగా చెడిపోయే పరిస్థితికి వచ్చింది ఈ బ్రిడ్జికి సేఫ్టీ కోసం పక్కలకు ఎలాంటి బ్యారికెట్లు కూడా లేవు. ఇంతగా గుంతలు ఏర్పడినప్పటికీ అదే బ్రిడ్జిపై నాయకులు, ఉన్నతాధికారులు వెళ్తున్నారు. కానీ దాని గురించి ఎలాంటి ఆలోచన కూడా చేయటం లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వీలైనంత తొందరలో కొత్త బ్రిడ్జిని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న డిఎస్పి



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12(నిజం న్యూస్) గణేష్ నవరాత్రి మహోత్సవాలతో సమాజంలో ఐక్యత నెలకొంటుందని నారాయణపేట డిఎస్పి శ్రీ లింగయ్య గారు అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. దైవ భక్తితో మనసు ఆహ్లాదం చెందుతుందని అభిప్రాయపడ్డారు. కోటకొండ లో ప్రతిష్టించిన గణేష్ మండపాలను డి.ఎస్.పి సందర్శించారు. బొడ్రాయి వీధి దగ్గర ఏర్పాటు చేసిన మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈశ్వరుడి మందిరం దగ్గర ఏర్పాటుచేసిన గణపతికి, అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసిన గణపతికి, మార్కెట్ లైన్ గణపతికి, బ్రాహ్మణ వీధి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామమంతా కలియతిరిగి వినాయక ఉత్సవాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లింగయ్య గారు మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనం మహోత్సవాలను శాంతియుతంగా, స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలని సూచించారు. విభేదాలు లేకుండా, తగాదాలు పడకుండా సామరస్య పూర్వకంగా పండుగ వాతావరణం లో నిమజ్జన వేడుకలు చేసుకోవాలని నిర్వాహకులకు చెప్పారు. గణేష్ మండపాలు చాలా అందంగా ముస్తాబు చేశారని, భక్తిశ్రద్ధలతో వినాయకుని కొలవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగయ్య గారికి గణేష్ మండప నిర్వాహకులందరూ ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ప్రసాదం అందజేసి అభినందించారు. గ్రామంలోని చాలా వినాయకుల దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో దాదాపు 40 కి పైగా వినాయకులు ప్రతిష్టించినట్లు విశ్వహిందూ పరిషత్ నాయకులు చెప్పారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, నారాయణపేట రూరల్ సబ్ ఇన్ స్పెక్టర్ రాముడు, బీజేపీ సీనియర్ నాయకుడు కొంగరి రాములు, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బీడీల లక్ష్మణ్ , విశ్వహిందూ పరిషత్ మరియు వినాయక ఉత్సవ కమిటీ నాయకులు తీగలి రాజు, గుండెగారి కాశీనాథ్, ఎంగలి నవీన్, పగుడాకుల రవికుమార్, ఎంగలి సిద్రాములు, ప్రభంజన్ రావు, బొమ్మన్ పాడు శేఖర్,ఎంగలి సురేందర్,చర్లపల్లి ఆంజనేయులు, బీడీల రాజు,కమ్మరి మహేష్,, సాకలి రామకృష్ణ, వడ్ల కాలప్ప, బొల్లు రాము, చెవుల రవి, మూగి రవి, కెంచే కుమార్, కావలి నరసింహులు, కోస్గి దస్తప్ప, తదితరులు పాల్గొన్ననారు

# ఎమ్మెల్యేను పరామర్శించిన కొత్తకోట చికెన్ వ్యాపార సంఘం నాయకులు



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 12 (నిజం న్యూస్): దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తండ్రి గవినోళ్ల కృష్ణారెడ్డి గత కొద్ది రోజుల క్రితం స్వర్గీయులు అయిన సందర్భంగా కొత్తకోట చికెన్ వ్యాపార సంఘం దుకాణాల యాజమాన్యం నియోజక వర్గం సీసీ కుంట మండలం దామగ్నపురం గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పరామర్శించారు. పరామర్శించిన వారిలో చికెన్ వ్యాపార సంఘం అధ్యక్షులు నగరాల తిరుపతిరెడ్డి , శేఖర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి , రాజు , జిమ్ బాలు , మహమూద్ , బాలు , కొండాన్న చికెన్ వ్యాపార సంఘ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ పరిశ్రమకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు చే ప్రారంభిచాపడింది

శేరిలింగంపల్లి, 12 ఆగష్టు ( నిజాం చెపుతాం ):- శేర్లింగంపల్లి నియోజకవర్గం మణికొండ విప్రో సర్కిల్ దగ్గర నూతనంగా ఏర్పాటుచేసిన జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ ని ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,హైదరాబాదులో ఇలాంటి టెక్నాలజీ పరిశ్రమలు పెట్టినందుకు సంతోషంగా ఉందన్నారు.ఈ జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ కంపెనీ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల యొక్క సేఫ్టీని తెలుపుతుందన్నారు.అత్యుత్తమ నాణ్యత మరియు పరిశోధన మరియు అభివృద్ధి సహకారాలతో పాటు బలమైన గ్లోబల్ ఇన్నోవేషన్ ప్లాట్ఫారంతో నడిచే గ్లోబల్ ఓ ఈ ఎం ల యొక్క విభిన్న కస్టమర్ బేస్ తో బలమైన సంబంధాల ఆధారంగా ప్రఖ్యాత వాహన తయారీదారులకు సరఫరాదారుగా మంచి స్థానంలో జెడ్ ఎఫ్ ఉంటుందని అన్నారు.భారతదేశంలో మొట్టమొదట బ్రాంచ్ ని ప్రారంభించిన జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ సమస్త కు అభినందనలు తెలియజేశారు.అనంతరం జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ వైస్ ప్రెసిడెంట్ రుడాల్ఫ్ స్టార్క్ మాట్లాడుతూ,ఈ ప్రారంభోత్సవం అంతర్జాతీయంగా మా మార్కెట్ వృద్ధిని బలపరుస్తుంది.మా వృద్ధి కస్టమర్లకు దగ్గరగా ఉండటంపై ఆధారపడి ఉంటుంది,భారతీయ మార్కెట్ విస్తరిస్తుంది అదనంగా మేము భారతదేశం నుండి అంతర్జాతీయ ఇంజనీరింగ్ డిమాండ్లను వేగంగా మరియు సరసమైన ధరతో తీర్చగలము. జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవికుమార్ తిరుముకులు మాట్లాడుతూ,ఈ అత్యాధునిక సదుపాయం మా సామర్థ్యాలు,ఆవిష్కరణలు మరియు గ్లోబల్ ఎంగేజ్మెంట్ పట్ల మా నిబద్ధతను ప్రతి బింబిస్తుంది.పాసివ్ సేఫ్టీ కోసం సాంకేతికత అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా మేము మా సాంకేతికత నైపుణ్యాన్ని బలోపితం చేస్తున్నాము మరియు సహకారం మరియు జ్ఞానమార్పిడి యొక్క అంతర్జాతీయ సంస్కృతిని ప్రోత్సహిస్తున్నాము. ఈ కేంద్రం నూతన ఆవిష్కరణలకు మార్గ నిర్దేశం చేస్తుంది భద్రత నిబంధనలో పురోగతిని తీసుకొస్తుంది మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా కస్టమర్లకు గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది. జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ ప్రెసిడెంట్ ఆకాష్ పాస్సె మాట్లాడుతూ,ఈ ప్రారంభోత్సవం భారతదేశం పట్ల జెడ్ ఎఫ్ యొక్క శాశ్వతమైన నిబంధన ప్రతిభంబిస్తుంది.ఈ అత్యాధునిక కేంద్రం మా మార్కెట్ ను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.భారతదేశం లో 200 పైగా ఉద్యోగులు మరియు వ్యూహాత్మక పెట్టుబడులతో పాటు కీలకమైన ప్రాంతాలలో ప్యాసివ్ సేఫ్టీ పురోగతిని కలిగి ఉంది.ఈ విస్తరణ సేఫ్టీ టెక్నాలజీలో మా పనిని మరింత మెరుగుపరుస్తుంది మరియు భారతదేశంలో ఇంకా ప్రపంచవ్యాప్తంగా భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి అగ్రశ్రేణి పరిశ్రమ భాగస్వాములతో సహకరించడానికి మాకు సహాయపడుతుంది. పెరుగుతున్న ఇంజనీరింగ్ విభాగం స్థానిక ప్రతిభను పెంపొందించడం మరియు ప్రపంచ అవసరాలను తీర్చడంలో మా నిబందతకు అద్దం పడుతుంది



ఇది భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న భద్రత పరిష్కారాలను కోరుకునే వివిధ రంగాల్లోని కస్టమర్లకు జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ నీ ఒక ముఖ్యమైన కేంద్రంగా చేస్తుంది.ఈ కార్యక్రమంలో జెడ్ ఎఫ్ లైఫ్ టెక్ యాజమాన్యంతో పాటు,విష్ణువర్ధన్ రెడ్డి హనుమంత్ రెడ్డి,హరీష్ లక్ష్మణ్,భవాని శ్రీ, ప్రశాంత్,స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

**- రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు.**

**- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులిమామిడి లక్ష్మీనారాయణ గౌడ్.**



మహేశ్వరం, సెప్టెంబర్ 12 నిజం, న్యూస్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రంలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ పులిమామిడి లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సివిల్ సప్లై కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ డిసి చౌహాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా గౌరవ వేతనాన్ని అమలు చేయాలని వారు అన్నారు. హమాలిని ప్రభుత్వమే భరించాలని వారు తెలిపారు. ప్రమాదవశాత్తు రేషన్ డీలర్ మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియాతో పాటు 30 వేల రూపాయలను దహన సంస్కారాల నిమిత్తం తక్షణ సాయంగా అందజేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. పై సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి మల్ల హనుమాన్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై. భానుచందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరస్వామి, ఎండి రఫీక్, కృష్ణ గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పారెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక వారోత్సవాలు



మాడ్గుల సెప్టెంబర్ 12(నిజం చెపుతాం):మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో గురువారం అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో పౌష్టి వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్ వైజర్ జయమ్మ మాట్లాడుతు చిరుధాన్యాల వల్ల పోషకాహారం అందుతుందని వాటిని ఇంట్లోనే మొలకల రూపంలో ఏ విధంగా చేసుకోవాలో సూచించారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేందర్,అంగన్వాడీ టీచర్లు అన్నేపాక ఎల్లమ్మ,వనం మంజుల, ఆశా వర్కర్లు, ఆయాలు, గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతి తో గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దే

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**

మహేశ్వరం, సెప్టెంబర్ 12 నిజం, న్యూస్ ప్రతినిధి:పల్లె ప్రగతి తో గ్రామాల రూపురేఖలను మార్చిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో రూపాయలు 50 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను బొద్రాయి వద్ద ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ రంగంలో పరుగులు పెట్టించిన సీఎం కేసీఆర్ ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేడు నేటికీ ప్రజల గుండెలలో గుర్తున్నాయని ఆమె తెలిపారు. మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి మంచినీరు ఇవ్వడం జరిగిందని అన్నారు. డంపింగ్ యార్డ్, లో వైకుంఠధామాలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు నిర్వహించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణను నిలిపినామని ఆమె పేర్కొన్నారు. అనంతరం కేజీబీవీ, డిగ్రీ కళాశాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు అనుమగల్ల చంద్రయ్య, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్ నాయకులు కాకి కుమార్, యూత్ అధ్యక్షుడు దయ్యాల శీను, నాయకులు మంత్రి రాజేష్, బండారు లింగం, ప్రభాకర్ రెడ్డి, గుత్తి పాండు, మోతిలాల్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్లు కడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య, దుడ్డు కృష్ణ యాదవ్, వర్కాల యాదగిరి గౌడ్, మాజీ సర్పంచ్ ఆనందం, సంజయ్, మునగపాటి నవీన్, సలీం, బాలరాజ్, సంజీవ, దిద్దల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లికి తొలిసారి బోనమెత్తిన భక్తులు



**- సారెలు అందించిన బీపీ నాయక్ దంపతులు**

బోనకల్: సెప్టెంబర్ 12 నిజం చెపుతాం:గురువారంఇటీవల ప్రతిష్టించిన శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి సమేత గోపయ్య స్వామి మరియు ఆదిపరాశక్తి అంకమ్మ తల్లి ల 16వ రోజు పండుగ మహోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు నెత్తిన తొలిసారి బోనమెత్తుకుని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయానికి వెళ్లి ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. యువ నాయకులు బీపీ నాయక్ కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు, ఈ సందర్భంగా భక్తులకు సారే అందించారు. గ్రామ ప్రజలను సల్లంగా చూడాలని, వానలు సమపాళ్లలో సమృద్ధిగా కురవాలని..పంటలు బాగా పండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. లలిత ఆధ్వర్యంలోని శ్రీ షిరిడి సాయిబాబా భక్తబృందం పాటలు పాడి భజనలు చేసి ఆహ్లాదకరమైన వాతావరణము తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు దంపతులు, బానోత్ శ్రీనివాస దంపతులు, ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గురువులను మించిన దైవం లేదు...







**- సమాజం మార్గదర్శకులు గురువులే.**

**- కౌన్సిలర్ జాపాల భావన సుధాకర్.**

మహేశ్వరం, సెప్టెంబర్ 12 నిజం, న్యూస్ ప్రతినిధి:గురువులను మించిన దైవం లేదని, గురువులే సమాజా శోధకులని కౌన్సిలర్ జాపాలా భావన సుధాకర్ అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాల నుండి పేద విద్యార్థులకు ఒక మార్గదర్శకంగా ఉంటూ ఎంతోమందికి దిక్సూచిగా నిలుస్తున్న ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు ఆయన ఘనంగా ఆత్మీయ వీడుకోలు సత్కార సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో ఎంతో మంది ఉన్నత శిఖరాలకు చేరుకొని ఒక ఐఏఎస్ గా, ఒక ఐపీఎస్ గా సమాజానికి సేవలందిస్తున్న అధికారులకు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులే మార్గదర్శకాలని ఆయన అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో 50 మంది ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఒక పండుగ వాతావరణం లో నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఎంతోమంది ఉన్నత శిఖరాలకు చేర్చిన ఉపాధ్యాయులను సన్మానించే భాగ్యం కలిగినందుకు ఎంతో గర్వపడుతున్నానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు చెప్పారు. అనంతరం గురువులకు పాదాభివందనం చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ పంతులు, రాములు, శంకర్, పాండు, దేవేందర్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి గణేష్ మండపంలో సిఐ రఘు పూజలు...





గండిపేట్, సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం): గణేష్ నవరాత్రులు పురస్కరించుకొని లంగర్ హౌస్ డిఫెన్స్ కాలనీలో ప్రసన్నాంజనేయ స్వామి గణేష్ మండపం ఇన్స్పెక్టర్ రఘుకుమార్ పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. కాగా లంగర్ హౌస్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో కూడా ఇన్స్పెక్టర్ రవికుమార్ ఘనంగా పూజలు నిర్వహించి, ఊరేగింపులో పాల్గొన్నారు. గౌరీశెట్టి బాబురావు, ఎం శ్రీనివాస్, కొమరవెల్లి సుధాకర్, కంచర్ల వెంకటేష్ గుప్తా, ఏం సత్యనారాయణ, రామాంజనేయులు, సర్వ వెంకటేష్, ఆకుతోట వెంకటేష్, బి.కృష్ణ, కొమ్ము కార్తీక్, నిఖిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్పీ రోహిత్ రాజ్



భద్రాచలం సెప్టెంబరు 12 (నిజం చెబుతాం న్యూస్ ( ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:షేక్ ఇమామ్మి పి.సి.నెంబర్ ఏ.ఆర్.పి.సి.-1148 భద్రాచలం ఏ ఎస్ పి ఆఫీసులో గన్ మాన్ గా గత మూడు సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు. ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ అయినా రోహిత్ రాజ్ కుమార్ గతంలో భద్రాచలం ఏఎస్పీగా ఉన్నప్పుడు వారి వద్ద గన్ మాన్ గా చేశాడు. ఇమామ్ తన పిల్లలలో షేక్ రెహమాన్(19) మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండేవాడు.తనకు వచ్చే జీతంతోనే అటు కుటుంబ పోషణ ఇటు తన పిల్లోడి యొక్క వైద్య ఖర్చులను భరిస్తూ ఇబ్బంది పడుతూ ఉండేవాడు.నాడు ఒకానొక సందర్భంలో ఇతని యొక్క పరిస్థితిని తెలుసుకొని రోహిత్ రాజ్ కుమార్ ఎస్పీ నాటినుండి నేటి వరకు తనకి ఆర్థిక సాయం చేస్తూ తన మిగతా పిల్లలకి ఉన్నత విద్య కై మార్గం నిర్దేశకం చేస్తూ ఉన్నారు. తాను బదిలీపై వేరే జిల్లాకు వెళ్లిపోయిన కూడా రెహమాన్ యొక్క ఆరోగ్యం ఎలా ఉందని నిత్యం ఇమామ్ ద్వారా తెలుసుకున్నారు. నాడు ఏఎస్పీగా వెళ్లిపోయిన నేడు ఎస్పీగా తిరిగి భద్రాద్రి కొత్తగూడెం కి వచ్చిన కూడా తాను అదే మానవత దృక్పథంతో ఉండి ఇమామ్ యొక్క పిల్లగాడి ఆరోగ్య విషయంలో అంతే శ్రద్ధతో ఉండి,పోలీస్ శాఖ వారి నుండి వచ్చే భద్రత సహాయాన్ని కూడా అందించి పిల్లవాడి వైద్య ఖర్చులకు ఉపయోగపడేలాగా చేశారు. ఇమామ్ మరియు వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా ఎస్పీకి కృతజ్ఞత భావులై ఉంటామని వారి సహాయాన్ని వారి పిల్లలకు చేసిన మార్గ నిర్దేశకాలకు వెలకట్టలేనిదిగా భావించి వారికి ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. పోలీస్ శాఖలో ఉన్నత స్థితిలో ఉండి తన వద్ద పనిచేసే వారి కుటుంబ సంరక్షణకై మరియు వారికి సహాయం చేయుటలో ఎప్పుడు ముందుండే భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజకుమార్ వృత్తిపట్ల హుందాతనం అలాగే వ్యక్తిగతంగా కూడా మానవతా హృదయం కలిగిన వారిని తెలియజేస్తూ వారికి ఇదే మా సెల్యూట్. జైహింద్.

## వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన రోడ్డుకు మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం

**- రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టిన భాగం ఫౌండేషన్**

**- రైతన్నకు బాసటగా ముందడుగు**



బోనకల్: సెప్టెంబర్ 12. నిజం చెపుతాం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆనవాళ్లు లేకుండా కొట్టుకుపోయిన డొంక రోడ్డుకు భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ చొరవ తీసుకొని మరమ్మత్తు పనులు చేపట్టారు. మండల పరిధిలో ఆళ్లపాడు నుండి నారాయణపురం వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకుపోవడంతో.. ఈ మార్గం గుండా పంట పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్య పరిష్కారం కోసం రైతన్నలు భాగం రాకేష్ ను కలిశారు. సమస్య పట్ల సానుకూలంగా స్పందించిన భాగం రాకేష్ రోడ్డు మరమ్మత్తు పనుల విషయంలో రైతన్నలకు బాసటగా నిలిచాడు. అనుకున్నదే తడవుగా జెసిబితో పనులు ప్రారంభించి రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేశారు. రైతన్నల సమస్యకు పరిష్కారం చూపిన భాగం రాకేష్ కు స్థానిక ఎస్ ఐ, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలుపగా, రైతన్నలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగం ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ, రైతులు రామిశెట్టి వెంకటేశ్వర్లు, బుంగ రాములు, బండి పుల్లయ్య, బుంగ వెంకటి ఎస్కే జానీ, కృష్ణ , మున్నీర్ ,సురేష్ రమేష్, దొంతి బోయిన పుల్లరాజు, సంపసాల భాస్కరరావు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకా నగర్ కాలనీలో పూజ మరియు అన్నదాన కార్యక్రమానికి ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సతీమణి ప్రవీణ






భద్రాచలం సెప్టెంబర్ 12( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ద్వారక నగర్ కాలనీలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఇంటి వద్ద శ్రీ వినాయక చవితి మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సతీమణి ప్రవీణ అనంతరం అన్నప్రసాదం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ అన్నప్రసాదం కార్యక్రమాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సతీమణి ప్రవీణ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు భీమవరపు వెంకటరెడ్డి, నరసింహారావు, జయ భారతి హాస్పిటల్ చారి, హరీష్, మానే కమల, అనురాధ మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ,ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



బోనకల్ సెప్టెంబర్12. నిజం చెపుతాం:బోనకల్ మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ,ఆధ్వర్యంలో 500 మందిరికి మహా అన్నదాన కార్యక్రమాని, శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ప్రారంభించారులి ఈ సందర్భంగా లి కమిటీ వారు మాట్లాడుతూ గణేశుని అన్నదాన కార్యక్రమం పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని. దేవుడికి సేవ చేయడం ఎంతో అదృష్టం అని మనిసికి తోచినంత సేవ దేవునికి చేయడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో లికమిటీ సభ్యులు బన్నీ. సన్నీ. ఉదయ్. లక్ష్మణ్. నరేష్. వంశి. పెద్దప్రోలు మురళి. పెద్దపోలు వెంకటేశ్వర్లు. పోతగాని రామకృష్ణ. గుండగాని రవి. పెద్దప్రోలు కొండ. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వరసిద్ధి వినాయక పూజాకార్యక్రమంలో పాల్గొన్న సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్







భద్రాచలం సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి సన్నిదినందు కొలువుదీరిన శ్రీ.వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాలలో భాగంగాఉత్సవ కమిటీ సీతారామాంజనేయ యూత్ వారి ఆధ్వర్యంలో ఆ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి చేపట్టిన మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బూర్గంపహాడ్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ఈ కార్యక్రమంలో.శ్రీ సీతారామాంజనేయ దేవాలయ కమిటీ నిర్వాహుకులు-స్థానిక ఉత్సవ కమిటీ, సభ్యులు, గ్రామస్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు మండలంలో వరద బాధితులకు నష్టపరిహారం చెక్కులను అందజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వరద బాధితులకు ప్రకృతి వైపరీత్యాల ఆర్థిక సహకార చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మీడియా మిత్రులతో మాట్లాడుతూ మొన్న భారీ వర్షాల వలన నష్టం జరిగిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మణుగూరులో బాధితులకు చెక్కులు పంపిణీ చేసాం అని 2000 కుటుంబాలకు, 16 వేల 500 చొప్పున బాధితుల ఖాతాల్లో జమ చేశాం అని అశ్వాపురం 205, బూర్గంపాడు ఎనిమిది మందికి, పినపాక రెండు కుటుంబాలకు, మణుగూరు 1817 కుటుంబాలకు ఖాతాల్లో జమ చేస్తున్నాం అని అశ్వాపురం, మణుగూరు వరదల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు వేంటనే ఐదు లక్షల చొప్పున తక్షణ సహకారం అందించాం అని కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప ఇంతవరకు ఏ ప్రభుత్వం ఇలాగా తక్షణ సహాయం అందించలేదు అని కూలిపోయిన నివాసాల బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మించి కట్టిస్తాం అని ఈ వరదలు ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించడం ఒకవైపు అయితే మరోవైపు గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం ఉంది అని కట్టు వాగులపై చెక్ డ్యాములు నిర్మించడం వల్ల ఈ వరదలకు కారుకులయ్యారు అని మరోవైపు సింగరేణి అధికారుల నిర్లక్ష్యం పట్టణం చెక్ డాం నిర్మాణం కోతకు గురై సింగరేణి ఓబీ నీరు తో సుందరయ్య నగర్ వరద పోటుకి గురైంది అని కట్టు వాగులో సింగరేణి మట్టి తలపిస్తుంది అని కేవలం సింగరేణి నిర్లక్ష్యం వల్లనే ఈ సంఘటన చోటుచేసుకుంది అని తెలియపరిచిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ఎమ్మార్వో, రాఘవరెడ్డి ఎంపీడీవో, శ్రీనివాస్ ,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు మున్సిపాలిటీ కమిషనర్ ఉమామహేశ్వరరావు మరియు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, పిరినాకి నవీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమం

### - పాల్గొన్న ఎమ్మెల్యే వెంకట్రావు, నక్క ప్రసాద్, తమ్మల వెంకటేశ్వరరావు (టీవీ)



భద్రాచలం సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎంపీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు విచ్చేసి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. తనంతరం ఎంపీ కాలనీ యూత్ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని మరియు పట్టణ ప్రముఖులు నక్క ప్రసాద్ ని తమ్మల వెంకటేశ్వరరావు (టీ.వీ) ని సత్కరించడం జరిగింది అనంతరం ఎంపీ కాలనీలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమం లో పాల్గొనేందుకు వచ్చిన భక్తులకు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో భద్రాచల పట్టణ ప్రముఖులు నక్క ప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మల వెంకటేశ్వరరావు ఎండి నవాబు. దయారం ప్రజాపతి మల్లెల లోకేష్ తదితరులు పాల్గొనడం జరిగింది గణపతి నవరాత్రి మహోత్సవమునకు సహాయ సహకారాలు అందించిన దాతలకు ఎంపీ కాలనీ యూత్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అయ్యప్ప కాలనిలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం



భద్రాచలం సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు ముఖ్యకార్యకర్తలసమావేశంకార్యక్రమానికి దేగల వంశీ అధ్యక్షతన ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మాల మహానాడు భద్రాచలం పట్టణ అధ్యక్షుడు గా దేగల శివ తండ్రి రాజు ని నియమించడం జరిగింది. రాబోవు రోజుల్లో ను జిల్లా వ్యాప్తంగా కమిటీలు ఏర్పాటు చేసి మాలల ఐక్యత కోసం పాటుపడతానని అన్నారు. దేగల శివ మాట్లాడుతూ భద్రాచలం మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు గానియమించిన జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ కి ధన్యవాదాలు తెలుపుతూ నా పై పెట్టిన నమ్మకాన్ని మాలల సమస్యల పట్ల నిరంతరంగా పోరాడతానని సంఘానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి యటపాక మండల అధ్యక్షులు దేగల పద్మారావు , పతకమూడి లక్ష్మణ్ రావు,కుసిని సాత్విక్,తునికి సాయి తేజ, తదితరులు పాల్గొన్నారు.

## బీజాపూర్ జిల్లాలో... మావోయిస్టుల ఘాతుకం

### - ఇన్ ఫార్మర్ నెపంతో.. ఇద్దరిని హతం.



చర్ల సెప్టెంబర్ 12 (నిజం న్యూస్) బీజాపూర్ జిల్లాలో నావోయిస్టులుఘా తుకానికి పాల్పడ్డారుఇన్ఫార్మర్ నెపంతో ప్రజాకోర్టు నిర్వహించి జప్పెమర్క గ్రామానికి చెందిన ఇద్దరిని చెట్టు కు ఉరివేసి బైరాన్ ఫుడ్ ఏరియా కమిటీ మావోయిస్టులు హత మార్చారు ముప్పే మర్క గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను రెండు రోజుల క్రితం కిడ్నాప్ చేశారు మడి సౌజ పోడియం కోసాలను చెట్టుకు ఉరివేసి హతమార్చారు అపహరించిన ముగ్గురిలో మిర్తూరు హాస్టల్లో చదువుతున్న విద్యార్థి పొడియంహిడ్మాను విడుదల చేశారు మృతదేహాల వద్ద లేఖను వదిలి వెళ్ళారు

## ఇరిగేషన్ ఏ.ఈ అవినీతి విధుల నిర్లక్ష్యం పై అధికారులు చర్యలు తీసుకోవాలి

### - ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ డిమాండ్.
### - తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లెం కోటి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:,సెప్టెంబర్12 (నిజం చెపుతాం) భద్రాది కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం కరకగూడెం ఇరిగేషన్ ఏ.ఈ ఇంచార్జ్ మణుగూరు సక్రు అవినీతి విధుల నిర్లక్ష్యం పై ఉన్నత స్థాయి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి:- ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ డిమాండ్తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లెం కోటి ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ఇరిగేషన్ ఏ .ఈ సక్రు కరకగూడెం పోస్టింగ్ ఉంటే అక్కడ స్థానికంగా ఉండకుండా ఏజెన్సీ అలవెన్స్ తీసుకుంటూ సక్రమంగా విధులు నిర్వహించడం లేదని ఘాటుగా విమర్శించారు. దీనికి నిదర్శనం కరకగూడెం మండలంలో కలవల నాగారం గ్రామంలో చెరువు కబ్జాకు గురై నూతనంగా బిల్డింగు నిర్వహిస్తుంటే సొంత లంబాడి సామాజిక వర్గం అని చూసి చూడనట్టుగా లక్షలాది రూపాయలు దండుకొని ఇప్పటివరకు ఆ చెరువు వైపు చూసింది లేదు. చట్ట ప్రకారంగా చర్యలు లేవు. లంబాడి సామాజిక వర్గం వారికైతే ఒక న్యాయం చేస్తారా ఈ ఏఈ సక్రు మిగతా వారికైతే ఒక చట్టం జీవోలు ఉంటాయా...?అలాగే మండలంలో చాలా చెరువులు కనుమరుగై రికార్డ్లో విస్తీర్ణం ఒకరకంగా ఉంటది స్థానికంగా పోయి చూస్తే కబ్జా గురై వుంటారు. వీటిపై చర్యలు పట్టవు ఎందుకంటే ముడుపులు వస్తుంటాయి కదా సక్రు కి , మణుగూరు మండలంలో చట్టాలు పేరు చెబుతూ నేను ఎస్టీ అధికారిని అంటూ లక్షలాది రూపాయలు దండుకున్నారు చెరువుల నుండి అక్రమ మట్టితోలకాలకు ప్రధాన కారణం ఏఈ సక్రు. పేరంటాల చెరువు వద్ద తూము కాడ గండిపడి కట్టకు ప్రమాదం ఏర్పడి ఉంటే ప్రజల బాధలుపడతా ఉంటే ఏ ఈ నిర్లక్ష్యపు సమాధానం . ఇబ్బందులు రైతులు పడతా ఉంటే నిర్లక్ష్యం చేసి కడుపులో చల్లగదలకుండా హాయిగా ఉంటుండు ఈ అధికారి. ఫ్యూచర్ ప్లాన్ లేకుండా పనులను నత్తనడకన నడిచే విధంగా నిర్లక్ష్యం చేసే అధికారిపై 24 గంటల్లో చర్యలు తీసుకోకుంటే బలమైన ఉద్యమం ,ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తరుపున తీసుకుంటామని హెచ్చరిస్తున్నాం. పేరంటాల చెరువు కోసం, అభివృద్ధి కోసం, రక్షణ కోసం ప్రాణాలైనా అర్పిస్తాం. వెంటనే అధికారులు మరమ్మతులు చేసి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకుంటే భారీ ఎత్తు ఉద్యమం చేపడుతాం అని ఈ తెలిపారు.

## సామాన్యులకు ఒక న్యాయం

### - సంపన్నులకు ఇంకో న్యాయమా!!??
### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



సెప్టెంబర్:12:(నిజం చెబుతాం): కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో సామాన్యులకు ఒక న్యాయం సంపన్నులకు ఇంకో న్యాయం అన్నట్లుగా మున్సిపల్ అధికారుల వ్యవహారశైలి ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా 30వ వార్డు మథురబస్తీలో అనుమతులు లేకుండా చేస్తున్న అక్రమ సెల్లార్ నిర్మాణం విషయంలో తమ పార్టీ ఆధ్వర్యంలో గత నాలుగు నెలలుగా అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా తూతూమంత్రంగా నోటీసులు జారీ చేయడం తప్ప చర్యలు తీసుకున్న పాపాన పోలేదని విమర్శించారు. తదుపరి చర్యల కోసం టాస్క్ ఫోర్స్ కమిటీకి లేఖరాసి చేతులు దులుపుకున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. కావాలని జాప్యం చేస్తూ పరోక్షంగా అక్రమ నిర్మాణం చేపడుతున్న వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. జాతీయ రహదారిపై ఇసుక,కంకర పోసి పాదచారులు,వాహనదారులకు ఇబ్బందులకు గురిచేస్తున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై,అధికారుల వ్యవహారశైలి పట్ల స్థానిక ఎంఎల్ఏ సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. అధికారుల తీరుకు నిరసనగా త్వరలో మున్సిపల్ కార్యాలయం ముట్టడించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,సమీర్,నిఖిల్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికత భావాలతో బిజెపిలో చేరిన కొత్తపల్లి సరిత

### - మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్
### - ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్



( నిజం చెబుతాం న్యూస్ ) సెప్టెంబర్ 12 తిరుమలాయపాలెం,,నిత్యం భక్తి భావాలతో కీర్తనలతో ఆరాధన చేస్తూ ప్రజలను ఆధ్యాత్మికత వైపు మళ్లిస్తూ జీవనం కొనసాగిస్తున్న మండల పరిధిలోని కాకరవాయి గ్రామానికి చెందిన కొత్తపల్లి సరిత బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. గురువారం హైదరాబాద్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మల్కాజ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో ఆమె బిజెపి చేరారు. కొత్తపల్లి సరితను ఈటెల రాజేందర్ కండువా కప్పి బిజెపి లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయం అనుభవం ఉన్న నాకు ఎంతగానో భక్తి భావాలు కలగడం నిత్యం కీర్తనలతో ప్రజలను ఆధ్యాత్మిక వైపు మళ్లిస్తూ జీవనం సాగిస్తున్న నాకు బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి సూచనల మేరకు బీజేపీ పార్టీలో చేరటం ఎంతో సంతోషంగా ఉందని ప్రతినిత్యం ఎదుగుదలకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. కాకరవాయి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గతంలో ఎన్నో లలో వివిధ పదవులు అనుభవించిన నాకు మండల పరిధిలో కొందరు స్వార్థ రాజకీయ నాయకుల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆమె వెంట హైదర్ సాయి పేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నందిగామ భద్రా చారి కాకరవాయి గ్రామానికి చెందిన నల్లగట్టు భారతమ్మ బిజెపి లో చేరారు ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ కొత్తపల్లి సరితను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు గెల్ల సత్యనారాయణ బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్ రావు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ దోసపాటి ఉపేందర్ ఎన్ భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - సుద్ద వాగు తండా బి ఆర్ ఎస్ అధ్యక్షుడు బానోత్ ఆర్మీ రవి

( నిజం చెబుతాం న్యూస్ ) సెప్టెంబర్ 12 పాలేరు ,,పట్టపగలు హైదరాబాదులో టిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి మీద అరికపూడి గాంధీ మరియు కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని ఖండిస్తూ ప్రజాస్వామ్యంలో దాడుల సంస్కృతి మంచిది కాదని ఇలాంటి దాడులకు చేసినవారు వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని. ఈ దాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బాధ్యత వహించాలని దాడికి సహకరించిన పోలీస్ వారిని వెంటనే సస్పెండ్ చేసి అరికెపూడి గాంధీ మరియు ఆయన అనుచరుల మీద హత్యాయత్నం కేసు నమోదు చేయాలని తిరుమలాయపాలెం మండల బి ఆర్ ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. కేసీఆర్ ఏనాడో చెప్పారు ఈ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హైదరాబాద్ ఇమేజ్ పోతుందని అరాచక శక్తులు రాజ్యమేలుతాయని ఇప్పుడు అదే నిజమైంది కావున ప్రజాస్వామ్యవాదులంతాఈ దాడిని ముక్తకంఠంతో ఖండించి దాడిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ క్రమంలో బానోత్ రవి మోహన్ కిషన్ బాలు రమేష్ తందితరులు పాల్గొన్నారు

## వరద ముంపు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి


### - జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబి నర్సిరెడ్డి
### - సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం వరద నింపు రైతులకు వరిహారంఇవ్వాలని ఇటీవల కురిసిన వరదలకు సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి డిమాండ్ చేశారు పది రోజుల నుంచి కురిసిన వర్షాలకు కిన్నరసాని గోదావరి వాగులు వరులు విపరీతంగా వరదల వల్ల రైతు పొలాలు పూర్తిగా నష్టపోయిన రైతులకు అదే విధంగా కౌవులు రైతులకు పట్టా లేని వారికి అందరికీ నష్టపరిహారం ఇవ్వాలని కేంద్ర బృందాలు నష్టపరిహారాన్ని అంచనా వేస్తున్న సందర్భంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వంలు రైతులకు ఎకరానికి 20,000 చొప్పున ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. అదే విధంగా వరదలకు పశువులు మేకలు గొర్రెలు చనిపోయిన వాటికి నష్టపరిహారం ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంత మాటికి ఇవ్వలేదని ప్రభుత్వం పశువులకు ఒక్కొక్క దానికి 50 వేలు మేకలకు 5000 చొప్పున ప్రకటించారు వెంటనే అమలు చేయాలని నష్టపోయిన రైతులకు సమగ్రంగా సర్వే చేసి చిన్న సన్నకారు రైతులకు అందరికీ నష్టపరిహారం ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పైన ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం, పాపినేని సరోజన,ఎస్.కె అబిదా,భయ్యా రాము, గుంటక కృష్ణ , రాయల వెంకటేశ్వర్లు, కనకం వెంకటేష్ శ్యామల అజయ్ కుమార్, కందుకూరి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎమ్మెల్యేల కె రక్షణ లేదు

### - ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా సూటి ప్రశ్న



అశ్వారావుపేట సెప్టెంబర్-12,(నిజం చెపూతాం) గత పది సంవత్సరాలలో ఎన్నడూ చూడని విధంగా కొత్త పద్ధతులను, అలవాట్లను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని, పట్టపగలే ఒక శాసనసభ్యుడి పై దాడి జరిగితే ఇక సామాన్యుల పరిస్థితి ఎంటని, ఇందిరమ్మ రాజ్యంలో ఎమ్మెల్యేలకు కూడా రక్షణ లేదని, పాడి కౌశిక్ రెడ్డిని ఇంట్లో బంధించడం ఎంటని అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికార పార్టీ వారికి ఒక న్యాయం ప్రతిపక్ష పార్టీ వారికి మరొక న్యాయమా? కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తుందని, ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక ప్రశ్నించిన వారిపై దాడులు చేయడానికి ముందున్నారని, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ వారు చేసిన దాడిని అశ్వారావుపేట నియోజకవర్గ ఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఒక ఎమ్మెల్యే పై దాడి జరగడం చూస్తుంటే లా అండ్ ఆర్డర్ ఎలాంటి పరిస్థితిలో ఉందో అర్థమవుతుందని. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ని ఇంట్లో బంధించి అధికార పార్టీ వారిని ఎలా అనుమతిస్తారని, అధికార పార్టీ వారికి ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీ వారికి మరొక న్యాయమా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తుందన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే కేసులు పెట్టాలని వారు డిమాండ్ చేశారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేసిన గ్రామ వైద్యుడు



టేకులపల్లి సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం న్యూస్) టేకులపల్లి మండలం కుంటల్ల గ్రామపంచాయతీకి చెందిన ఆర్ఎంపి వైద్యుడు పాషా స్థానిక పాఠశాలలో సౌండ్ సిస్టం లేదని గమనించి గురువారం సౌండ్ సిస్టం ని బహుకరించారు , ఆయనను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే దేవ్ సింగ్ ఆర్ఎంపీ డాక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సభ్యత్వం నమోదు కార్యక్రమం



టేకులపల్లి సెప్టెంబర్ 12 (నిజం చెబుతాం న్యూస్) ఏజెన్సీ జీవో నెంబర్.3 ను పునఃరుదరించాలి అని టీఎస్ టిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఎస్ టిడిఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం లో భాగంగా యుపిఎస్. శంబూనిగూడెం, యుపిఎస్. మద్రాస్ తండా, జడ్పీహెచ్ఎస్ సులానగర్, టేకులపల్లి పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకున్నారు. ఏజెన్సీ జీవో నెంబర్ 3 ను మళ్ళీ అమలు చెయ్యాలని, ఏజెన్సీ అభ్యర్థులతో ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చెయ్యాలని, ఏహెచ్ఆర్ఏ జీవో ను వెంటనే విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బి. శంకర్, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్. రమేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ జి. బ్యాన్సిలాల్, రాంజీ, శంకర్, వీరన్న, కిషన్, మండల అధ్యక్షులు ఫుల్ సింగ్, రాంకిషన్ పాల్గొన్నారు.

## నిశ్శబ్దంగా గణనాథుని నిమజ్జనం



చర్ల సెప్టెంబర్ 12 (నిజం న్యూస్) మండలంలో నిశ్శబ్దంగా గణనాధుని నిమజ్జనాలు నిర్వహిస్తున్నారు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు సీఐ రాజు వర్మ ముందస్తు చర్యలో భాగంగా మండలంలో విగ్నేశ్వర ఉత్సవ కమిటీ లకు ఉత్సవాల్లో డీజే లను వాడరాదని ఒకవేళ వాడితే ఉత్సవ కమిటీ సభ్యులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు దీంతో వివిధ గ్రామాల నుంచి నిమజ్జనాలకు వచ్చే ఉత్సవ కమిటీ భజంత్రీల. నిత్యాల నడుమ ఊరేగించి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు